
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 170 | బుధవారం 14, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## ఇది రాజకీయ సభ కాదు..
# పోరాట సభ

- కొందరికి ఇది రాజకీయం
- మనం పెట్టింది ఉద్యమ సభ
- చావో రేవో తేల్చే సమస్య
- 24 ఏండ్ల నుంచి పక్షిలాగా తిరుగుతున్నా..
- నీళ్లను దొబ్బి పోదామనుకునే స్వార్థ శక్తులకు హెచ్చరిక

2లో

చలో నల్లగొండ సభ రాజకీయ సభ కానేకాదు.. ఉద్యమ సభ, పోరాట సభ అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తేల్చి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఒక్క పిలుపుతో పులులాగా కదిలివచ్చిన అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్లకు ఉద్యమాభివనందనాలు.



# కేసీఆర్ నిజంగా సత్యహరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రా



- కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌పై ఎదురుదాడి
- కేసీఆర్ సభ పెట్టి సానుభూతి పొందాలని చూస్తున్నారు
- మీ దోపిడీకి మేడిగడ్డ బలైంది. అన్నారం, సుందిళ్ల సున్నమైంది
- కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించింది బీఆర్ఎస్సే
- కేసీఆర్ ఓట్లు అడుక్కోవడానికి కొత్త అవతారం
- బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటే
- కూలిన పిల్లర్లను పరిశీలించిన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు

2లో



నల్లగొండ బీఆర్‌ఎస్ పబ్లిక్ మీటింగ్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ధీటైన కౌంటర్ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తప్పులన్నీ చేసి ఇప్పుడు సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నా రని విమర్శించారు. కేసీఆర్ నిజంగా సత్య హరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రావాల్సి ఉండేనన్నారు. అలా రాకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌పై ఎదురు దాడి చేస్తున్నారని రేవంత్ ఫైర్ అయ్యారు.

# ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు

**హనుమకొండ,అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన ఒక పొలిటికల్ డ్రామా అని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... ఈనెల 20వ తేదీ నుంచి తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రపంచంలో ముందుకు దూసుకెళ్తున్నామని తెలిపారు. 4.5 కోట్ల మంది పేదలకు కేంద్ర ప్రభుత్వం ఇళ్లను కట్టించి ఇచ్చిందని తెలిపారు. మోదీకి దేశ వ్యాప్తంగా అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రత్యర్థి కూటములకు బీటలు వారుతున్నాయని చెప్పారు. తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ ఎంపీ స్థానాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర దర్యాప్తు జరిపే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదన్నారు. కేంద్ర జలశక్తి మండలికి లేఖ రాసినట్లు గుర్తుచేశారు.





# డ్రామాలాడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు సీఎం రేవంత్ సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బయలుదేరి వెళ్లిన విషయం తెలిసిందే. ఈ విషయంపై బీజేపీ ఎంపీ బండిసంజయ్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మళ్లీ కాళేశ్వరం వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. మంత్రులు, ఇంజనీర్లు ఎప్పుడో కాళేశ్వరం వెళ్లి నివేదిక ఇచ్చారు కదా అని అన్నారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కృష్ణా నీటి పేరుతో బీఆర్ఎస్, కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ డ్రామాలాడుతోందని విమర్శించారు. ముక్కు నేలకు రాసి బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలను గాలికొదిలేసినందుకు కాంగ్రెస్ క్షమాపణ కోరాలన్నారు. అసెంబ్లీ విలువైన సమయాన్ని వృధా చేస్తారా అంటూ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. “మేం కొట్లాడుతుంటే, నిధులిస్తుంటే కాంగ్రెస్‌కు ఓట్లేయడం న్యాయమా” అని బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు.



## పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభం..

సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా, సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్రం కీలక ప్రకటన చేసింది. కోటి ఇండ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా ‘పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన’ పథకాన్ని ప్రకటించింది.

వివరాలు 2లో..



## కేటీఆర్, హరీశ్ రావులు ప్రయాణిస్తున్న వాహనంపై కోడిగుడ్లతో దాడి

బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావులకు ఊహించని నిరసన ఎదురయింది. వారు ప్రయాణిస్తున్న బస్సుపై కోడిగుడ్ల దాడి జరిగింది. నల్గొండలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సాయంత్రం భారీ బహిరంగసభను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

వివరాలు 2లో..



## ఢిల్లీలో ఉద్రిక్తత.. రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం..

తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన ‘ఛలో ఢిల్లీ’ కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది. ‘ఛలో ఢిల్లీ’ కార్యక్రమంలో భాగంగా పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్‌కు రైతులు భారీ సంఖ్యలో చేరుకున్నారు.

వివరాలు 2లో..




## భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీ

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతున్నది. తాజాగా ప్రభుత్వం రాష్ట్రంలో 40 మంది మున్సిపల్ కమిషర్లను బదిలీ చేసింది. రేపటిలోగా ఆయా ప్రాంతాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీచేసింది. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

## కనీస మద్దతు ధరకు చట్టబద్ధత : రాహుల్ గాంధీ హామీ

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**



డిమాండ్ల సాధనకు రైతులు ఛలో ఢిల్లీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపొంది పాలనా పగ్గాలు చేపడితే రైతులందరికీ తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కల్పిస్తూ చట్టపరమైన భద్రత కల్పిస్తామని రాహుల్ భరోసా ఇచ్చారు. స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారు. ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయమని 15 కోట్ల మంది రైతుల జీవితాలను ఇది మార్చేస్తుందని, వారి సౌభాగ్యానికి దారితీస్తుందని రాహుల్ పేర్కొన్నారు. న్యాయం చేసే దిశగా ఇది కాంగ్రెస్ తొలి గ్యారంటీ అని ఆయన వివరించారు

# పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభం..

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా, సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్రం కీలక ప్రకటన చేసింది. కోటి ఇండ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రకటించింది. తాజాగా ఆ పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. "మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. రూ.75 వేల కోట్ల పెట్టుబడితో తీసుకొస్తున్న ఈ ప్రాజెక్ట్‌తో.. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందొచ్చు. ప్రజలపై ఎలాంటి వ్యయభారం ఉండదని హామీ ఇస్తున్నాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్ (ట్విటర్)'లో వెల్లడించారు.

# కేటీఆర్, హరీశ్ రావులు ప్రయాణిస్తున్న వాహనంపై కోడిగుడ్లతో దాడి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావులకు ఊహించని నిరసన ఎదురయింది. వారు ప్రయాణిస్తున్న బస్సుపై కోడిగుడ్ల దాడి జరిగింది. నల్గొండలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సాయంత్రం భారీ బహిరంగసభను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్, కేసీఆర్, హరీశ్ రావులతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ప్రయాణిస్తున్న బస్సుపై ఎన్ఎస్ యూఐ కార్యకర్తలు కోడిగుడ్లను విసిరారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు గోబ్యాక్ అంటూ వారు నినాదాలు చేశారు. అయితే వెంటనే అప్రమత్తమైన పోలీసులు వీరిని అడ్డుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నేతలు అక్కడి నుంచి ముందుకు సాగారు.

# ఢిల్లీలో ఉద్రిక్తత.. రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం..

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది. 'ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో భాగంగా పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్‌కు రైతులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ముందుగా పోలీసులు వచ్చినవాళ్లను వచ్చినట్టే అరెస్ట్ చేసి స్టేషన్‌లకు తరలించారు. కానీ, కాసేపటికే రైతుల సంఖ్య పెద్ద ఎత్తున పెరగడంతో అరెస్టులు సాధ్యం కాలేదు. వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దాంతో ఆందోళనకారులు తలోదిక్కు పరుగులు తీశారు. అక్కడి పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగానికి సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా వీక్షించవచ్చు.

# ఏకపక్షంగా స్టేజ్ టు కాంట్రాక్ట్ టెండర్ల ప్రక్రియ

**అన్యాయం జరిగిందని కొందరి ఆరోపణ**

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

పౌరసరఫరాల శాఖ స్టేజ్ టూ టెండర్లను పాత కాంట్రాక్టర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తూ అధికారులు నిర్వహించిన ఏకపక్ష టెండర్ల ప్రక్రియను రద్దు చేసి తిరిగి పారదర్శకంగా నిర్వహించాలని కూరెళ్ళ శివశంకర్, కూరెళ్ళ వెంకటచారి, కుమ్మరి సందీప్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని విలేకరులతో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను పౌరసరఫరాల ఎంఎల్ఎస్ పాయింట్ స్టేజ్ 2 కాంట్రాక్టర్ కోసం టెండర్లను ఆహ్వానిస్తూ ఈ నెల ఒకటిన పేపర్లో ప్రకటన ఇచ్చిన అధికారులు చివరి తేదీ 9గా పేర్కొన్నారన్నారు. టెండర్లపై విస్తృత ప్రచారం చేయని అధికారులు, పాత కాంట్రాక్టర్లకి లబ్ధి చేకూర్చేలా కఠిన నిబంధనలు పెట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 ఎంఎల్ఎస్ పాయింట్లు ఉండగా గతంలో ఒక్కో ఎంఎల్ఎస్ పాయింట్ స్టేజ్ టు టెండర్ కోసం 10 నుండి 20 వరకు దరఖాస్తులు వచ్చేవని, అధికారుల తీరు వలన జిల్లావ్యాప్తంగా ఉన్న ఎనిమిది ఎంఎల్ఎస్ పాయింట్ల కోసం కేవలం 20 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందన్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి, టెండర్లు రీకాల్ చేయాలని, విస్తృతంగా ప్రచారం నిర్వహించి తిరిగి టెండర్ల ప్రక్రియ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# చదువుకునే రోజుల్లోనే...మంత్రి దామోదర్, పద్మినీల ప్రేమాయణం

అందోల్, అక్షిత ప్రతినిధి:-

చదువుకునే సమయంలోనే ప్రస్తుత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ, ఆయన సతీమణి పద్మినీలు ప్రేమించుకొని 1985, జూలై 21వ తేదిన వివాహం జరిగింది. హైద్రాబాద్‌లో చదువుకునే రోజుల్లోనే వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి అటు తర్వాత స్నేహం పెళ్లి వరకు వెళ్ళింది . దామోదర్ రాజనర్సింహ మాదిగ కులానికి చెందిన వాడు కాగా, పద్మినీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన లక్ష్మారెడ్డి, విమల కూతురు పద్మినీ కాగా, మాజీ మంత్రి రాజనర్సింహ, జానాబాయిల కుమారుడు దామోదర్ రాజనర్సింహ.



దామోదర్ రాజనర్సింహ ఇంజినీరింగ్ (సివిల్)ను పూర్తి చేశారు. గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న సమయంలో తండ్రి హఠాత్తుగా మరణం చెందడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. దామోదర్ రాజనర్సింహ, పద్మినీల వివాహం యాదగిరి గుట్టలో జరిగినట్లుగా చెబుతుంటారు. వీరిద్దరికి త్రిష కూతురు ఉంది.

# ఇది రాజకీయ సభ కాదు.. పోరాట సభ

**కొందరికి ఇది రాజకీయం**

**మనం పెట్టింది ఉద్యమ సభ**

**చావో రేవో తేల్చే సమస్య**

**24 ఏండ్ల నుంచి పక్షిలాగా తిరుగుతున్నా..**

**నీళ్లను దొబ్బి పోదామనుకునే స్వార్థ శక్తులకు హెచ్చరిక**

నల్లగొండ,అక్షిత ప్రతినిధి :



చలో నల్లగొండ సభ రాజకీయ సభ కానేకాదు.. ఉద్యమ సభ, పోరాట సభ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తేల్చి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఒక్క పిలుపుతో పులులాగా కదిలివచ్చిన అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్లకు ఉద్యమాభివనందనాలు. ఇవాళ నల్లగొండలో చలో నల్లగొండ ప్రోగ్రాం తీసుకున్నాం. కారణం ఏందంటే.. ఎందుకు మనం ఈ సభ పెట్టాల్సి వచ్చింది. నాకు కాలు విరిగిపోయినా కుంటి నడకతోనే, కట్టె పట్టుకోని ఇంత ఆయాసంతో ఎందుకు రావాల్సి వచ్చింది. ఈ విషయం దయచేసి అందరూ ఆలోచించాలి అని కేసీఆర్ కోరారు. కొందరికి ఇది రాజకీయం. మనం పెట్టింది ఉద్యమ సభ, పోరాట సభ, రాజకీయ సభ కానే కాదు. కృష్ణా నదిలో మన జలాలు, నీళ్ల మీద మన హక్కు అనేది మనందరి బతుకులకు జీవన్మరణ సమస్య. చావో రేవో తేల్చే సమస్య. ఈ మాట 24 ఏండ్ల నుంచి పక్షిలాగా తిరుగుకుంటూ మొత్తం రాష్ట్రానికి చెబుతున్నా. ఇటు కృష్ణా కావొచ్చు. అటు గోదావరి కావొచ్చు. నీళ్లు లేకపోతే మనకు బతుకు లేదు. ఆ ఉన్న నీళ్లు కూడా సరిగా లేకపోతే బతుకులు వంగిపోయాయి ఈ నల్లగొండలో. లక్షా 50 వేల మంది మునుగోడు, దేవరకొండతో పాటు ఇతర ప్రాంతాల బిడ్డల నడుము వంగిపోయాయి. చివరకు ఈ జిల్లాలో ఉద్యమకారులందరూ కలిసి ఫ్లోరైడ్ బారినపడ్డ బిడ్డలను తీసుకుపోయి ప్రధానమంత్రి టేబుల్ మీద పండవెడితే అయ్యా మా బతుకు ఇది అంటే కూడా పట్టించుకోలేదు. ఆనాడు పార్టీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు లేరా. ఎవరూ పట్టించుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్లోరైడ్ రహితంగా తయారు చేశాం. ఇదే విషయాన్ని ప్రజలు కూడా చెబుతున్నారు. భగీరథ నీళ్లు వచ్చాక ఆ బాధలు పోయాయని ప్రజలు చెబుతున్నారని కేసీఆర్ తెలిపారు.

**నీళ్లు దొబ్బి పోదామనుకునే స్వార్థ శక్తులకు హెచ్చరిక ఈ చలో నల్లగొండ సభ : కేసీఆర్**

కొంత మంది సన్నాసులు తెలివి లేక వాళ్లకు వ్యతిరేకం అనుకుంటున్నారు ఈ సభ. ఉవ్వెత్తున మనం ఉద్యమం లాగా ఎగిసిపడకపోతే మనల్ని మనం కాపాడుకునే ప్రయత్నం చేయకపోతే ఎవరూ కూడా మన రక్షణకు రాడు. మీరు ఈ మాట గుండెల్లో రాసిపెట్టుకోండి. ఫ్లోరైడ్ నాడు ఎవడూ రాలేదు. ఓట్లు ఉన్నప్పుడు నంగనాచి కబుర్లు చెబుతారు. కానీ తర్వాత ఎవరూ రాడు. ఓటు గుద్దినక గద్దకెక్కిరంటే మన వీపుల గుద్ది బొందల నూకుతుంద్రు తప్ప ఎవరూ రాలేదు. ఇది జరిగిన చరిత్ర. ఇప్పుడు జరుగుతున్న చరిత్ర.. దయచేసి మీరు గమనించాలి. ఇది ఆషామాషీ కాదు. ఇది చిల్లరమల్లర రాజకీయ సభ కాదు. రాష్ట్ర ప్రభుత్వానికి కాదు, రాష్ట్ర నాయకులకు కాదు.. ఇవాళ నీళ్లు పంచడానికి సిద్ధంగా ఉన్న బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు కానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ, కేంద్ర నీటిపారుదల మంత్రికి గానీ, మన నీటిని దొబ్బి పోదామనుకునే స్వార్థ శక్తులకు గానీ ఒక హెచ్చరిక ఈ చలో నల్లగొండ సభ. ఏ ఒక్కరికో, ఓ వ్యక్తికో, కొద్ది మంది, పిడికెడు మంది గురించో సభ కాదు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రజల యొక్క జీవన్మరణ సమస్య. ఇప్పుడు జరుగుతున్నది చూసిన తర్వాత చాలా బాధపడ్డాం అని కేసీఆర్ తెలిపారు.

**నేనేం తక్కువ చేయలేదు..**

మీ అందరి ఆశీస్సులతో ఉద్యమాన్ని విజయవంతం చేశాం. రాష్ట్రాన్ని సాధించుకున్నాం. మీ అందరి దీవేనతో పది ఏండ్లు ఈ గద్దను పారిపాలన చేశాను. నేనేం తక్కువ చేయలేదు. ఎక్కడో పోయిన కరెంట్‌ను తెచ్చి నిమిషం పాటు కరెంట్ పోకుండా సప్లయి చేయించినం. ప్రతి ఇంట్లో నల్లా పెట్టి మంచినీళ్లు ఇచ్చాం. ఒకనాడు ఆముదాలు మాత్రమే పండిన నల్లగొండలో, బత్తాయి తోటలతో బతికిన నల్లగొండలో లక్షల లక్షల టన్నుల వరిధాన్యం పండించే పరిస్థితులు తెచ్చుకున్నాం. అంతకుముందు లేని నీళ్లు యెడికెల్లి వచ్చినయ్ అంటే దమ్ము కావాలి.. చేసే ఆరాటం ఉండాలి. ఇది నా ప్రాంతం నా గడ్డ, నా ప్రజలు అనే ఆరాటం ఉంటే ఎట్లైనా సాధించి రావొచ్చు అని కేసీఆర్ పేర్కొన్నారు.

# కేసీఆర్ నిజంగా సత్య హరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రా

**కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌పై ఎదురుదాడి**

**కేసీఆర్ సభ పెట్టి సానుభూతి పొందాలని పొందాలని చూస్తున్నారు**

**మీ దోపిడీకి మేడిగడ్డ బలైంది. అన్నారం, సుందిళ్ల సున్నమైంది కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించింది బీఆర్ఎస్సే**

**కేసీఆర్ ఓట్లు అడుక్కోవడానికి కొత్త అవతారం**

**బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటే**

**కూలిన పిల్లర్లను సీఎం, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పరిశీలించారు**

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి : నల్లగొండ బీఆర్ఎస్ పబ్లిక్ మీటింగ్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ధీటైన కౌంటర్ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తప్పులన్నీ చేసి ఇప్పుడు సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నా రని విమర్శించారు. కేసీఆర్ నిజంగా సత్య హరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రావాల్సి ఉండేనన్నారు. అలా రాకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌పై ఎదురు దాడి చేస్తున్నారని రేవంత్ ఫైర్ అయ్యారు. మేడిగడ్డ బ్యారేజీలో కూలిన పిల్లర్లను సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను ఎత్తి చూపారు సీఎం. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పై ఎదురుదాడి చేస్తున్నారు. సత్యాహరిశ్చంద్రుడిలా మాట్లాడుతున్నారు. కేసీఆర్ నిజంగా సత్యహరిశ్చంద్రుడే అయితే అసెంబ్లీకి రావాల్సి ఉండే. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించింది బీఆర్ఎస్సే. నల్లగొండ సభకు వెళ్లిన కేసీఆర్.. అసెంబ్లీకి ఎందుకు రాలేదు? నల్లగొండ దగ్గరా? అసెంబ్లీ దగ్గరా? కేసీఆర్ సభ పెట్టి సానుభూతి పొందాలని పొందాలని చూస్తున్నారు. మీ దోపిడీకి మేడిగడ్డ బలైంది. అన్నారం, సుందిళ్ల సున్నమైంది. సక్కగలేని తీర్మానానికి నీ అల్లుడు స్వాతిముత్యం ఎలా మద్దతు తెలిపారు? తీర్మాణంలో లోపాలుంటే మీరు వచ్చి సవరించాల్సి ఉండే. ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సభకు వచ్చి చెప్పాలి. ఉద్యమ ముసుగులో మంది పిల్లలను చంపి మేము అధికారం చేపట్టలేదు. మేడిగడ్డ కుంగినా కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదు. కాళేశ్వరం సమస్యను పక్కదారి పట్టించేందుకే నల్లగొండ సభ పెట్టారు. బాధ్యత విస్మరించి కేసీఆర్ సభకు రాకుండా పారిపోయారు. కుర్చిపోగానే కేసీఆర్‌కు ఫ్లోరైడ్ బాధితులు, నీళ్లు గుర్తుకొచ్చాయా?' అని కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు.

**సభకు రావాలే..**

'విపక్ష నేతగా కేసీఆర్ బుధవారం నాడు సభకు రావాలి. మీ స్వార్థం కోసం ప్రజలను వాడుకోవద్దు. విషయంలో ఏనుగు పోయింది తోక మిగిలింది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో కేసీఆర్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. నీళు నింపితే మేడిగడ్డ కుప్పకూలుతుంది. ఇంతపెద్ద లోపాన్ని చిన్న తప్పిదంగా చెబుతున్నారు. ఎల్ టీ సంస్థను బ్లాక్ చేయాలా? వద్దా? అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపై మీ స్టాండ్ చెప్పాలి. కేసీఆర్ ఓట్లు అడుక్కోవడానికి కొత్త అవతారం ఎత్తారు. ఇప్పుడు వీల్ ఛైర్ డ్రామా ఆడుతున్నారు. నల్లగొండ సభకు జనం రాకుంటే మహబూబ్ నగర్ నుంచి తీసుకెళ్లారు.' అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు సీఎం రేవంత్.

**బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనా?**

ఇదే సమయంలో బీజేపీ నేతలపైనా ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనా? ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్‌నకు చెందిన వారా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ సందర్శనకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలను ఆహ్వానించామని, బీజేపీ ఎమ్మెల్యేలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కు అవడానికే ఇక్కడికి రాలేదని సీఎం రేవంత్ ఆరోపించారు.



# అక్షిత అక్షరం వాస్తవాలకు దర్పణం





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ఉన్నది ఉన్నట్లు... ఉండదు కనికట్టుగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాహితంగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందని జనయేత్రి ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డా. మునీర్ అన్నారు. సోమవారం మిర్యాలగూడలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. మునీర్ మాట్లాడుతూ ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రంగా..ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. వాస్తవాలకు దర్పణం పట్టేలా అక్షిత అక్షర సమరం సాగిస్తుందన్నారు. అనతి కాలంలోనే పాఠకుల ఆదరణను చురగొని ప్రధాన స్రవంతి కల్గిన పత్రికలకు ధీటుగా అక్షిత వెలుగొందుతుందన్నారు.

# రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా..

**తెలంగాణ నుంచి బరిలో లేనట్టే..!**



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఈ సారి పెద్దల సభకు వెళ్లనున్నారు. రాజస్థాన్ నుంచి ఆమె రాజ్యసభ బరిలో దిగనున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆమె రేపు నామినేషన్ కూడా దాఖలు చేయనున్నారని తెలిపాయి. అయితే దీనిపై పార్టీ ఈ రాత్రికి తుది నిర్ణయం తీసుకోనుందని పేర్కొన్నాయి.దాంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ తెలంగాణలోని ఖమ్మం నియోజకవర్గం నుంచి బరిలో దిగుతారని జరుగుతున్న ప్రచారానికి తెరపడినట్లయ్యింది. ఈ సారి పెద్దలకు సభకు వెళ్తుంది కనుక ఆమె లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడే ఛాన్స్ లేదు. ఇదిలావుంటే సోనియాగాంధీ లోక్‌సభ నియోజకవర్గమైన రాయ్‌బరేలీ నుంచి ఆమె కుమార్తె, కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి ప్రియాంకాగాంధీ బరిలో దిగనున్నారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. సోనియాగాంధీ నామినేషన్ సమయంలో ఆమె వెంట పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపీ రాహుల్‌గాంధీ కూడా ఉంటారని కాంగ్రెస్ వర్గాలు తెలియజేశాయి.

# అన్నదాతను నిర్బంధించడం తప్పు : మోదీ సర్కార్‌పై ఆప్ ఫైర్

రైతుల ఛలో ఢిల్లీ ప్రదర్శన సందర్భంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ తీరుపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆప్ విరుచుకుపడింది. అన్నదాతలను జైల్లో నిర్బంధించడం తప్పని ఆక్షేపించింది. రైతుల ఆందోళన నేపథ్యంలో ఢిల్లీలోని బవానా స్టేడియంను జైలుగా మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తోసిపుచ్చామని ఆప్ ఓ ప్రకటనలో తెలిపింది. ఫిబ్రవరి 13న రైతుల మార్చ్ నేపథ్యంలో నిరసనకారులను అదుపులోకి తీసుకునేందుకు బవానా స్టేడియాన్ని తాత్కాలిక జైలుగా మార్చాలని కేంద్రం సోమవారం ఢిల్లీ ప్రభుత్వానికి లేఖ రాసింది.

# ఇసుకాసురుల ఇష్టారాజ్యం

### రామన్నపేట మండలం లో హల్చల్ చేస్తున్న అక్రమ ఇసుక రవాణా

### పగలైతే ఒక రేటు రాత్రికి మరో

### పర్మిషన్ ఉండదు పట్టుకునే నాథుడు ఉండదు

### మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ప్రభుత్వం మారినా ఇసుకాసురుల అక్రమ చందా మారలేదు. అధికారుల పంథా మారలేదని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి అక్రమ ఇసుక, మట్టి మైనింగ్ పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించినా రామన్నపేట మండల రెవిన్యూ,పోలీస్ అధికారుల్లో ఎలాంటి చలనం లేదని, మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా, రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ ఇసుక మాఫియా దగ్గర దండిగా మామూళ్లు దండుకుంటూ అక్రమ ఇసుక దందాకు అండగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధి లోని తుమ్మలగూడెం , శోభనాద్రిపురం , లక్ష్మపురం , బాచుప్పల, సూరారం, తూర్కపల్లి గ్రామాల్లో ఇసుక రీచ్ ల ఏర్పాటు చేసి కావాల్సిన వారికి పర్మిషన్ లేని ఇసుకను ట్రాక్టర్ సాయంతో తరలిస్తున్నారని, రిచ్ దగ్గర ఉండడంతో ఆక్రమ ఇసుక జోరుగా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారనే వాదన బలంగా వినిపిస్తుంది.

#### ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం

రామన్నపేట మండలంలోని ఇసుక రిచ్ లలో అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లపై ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమే.. అక్రమ ఇసుక ట్రాక్టర్లను కట్టడి చేయాల్సిన అధికారులే అండగా ఉంటే ఇంకా ఆపేదెవడు? అని ఫిర్యాదు చేసిన కొందరు బహిరంగంగానే వాపోతున్నారు. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు కొన్ని ఇబ్బంధులతో బదిలీ కావడంతో ప్రస్తుతం ఉన్న అధికారులు మాకెందుకాని అటువైపు వెళ్లడం లేదనే ప్రచారం జరుగుతుంది.

## శ్రీ భక్త మార్కొండేశ్వర ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు... పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణకేంద్రంలోని 12వ వార్డులోని శ్రీ భక్త మార్కొండేశ్వర ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈబ్రహ్మోత్సవాల్లో ముఖ్యఅతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు సంప్రదాయ ప్రకారంగా ఎమ్మెల్యే పల్లాకు ఘనంగా స్వాగతం పలికారు..అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు..అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, జన్మదినం సందర్భంగా వాలీబాల్ క్రీడోత్సవాలు....

### పోస్టర్ ఆవిష్కరణ చేసిన జనగామ ఎమ్మెల్యే పల్లా....



**జనగామ , అక్షిత ప్రతినిధి:**

ఫిబ్రవరి 17 మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకొని, జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట వద్ద, నియోజకవర్గ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను. ఈ నెల 15, 16 ,17 తేదీలలో నియోజకవర్గ యూత్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు.

## కోట్లాడి ప్రాజెక్టులు తెచ్చింది మేము...

### అప్పనంగా ఇచ్చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం....!

### తెలంగాణ కోసం కొట్లాడేది కేసీఆర్ మాత్రమే....!!

### సాగునిటీ హక్కులను కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ఉద్యమిస్తుంది..

### నల్గొండ సభకు 4వేల మందిపైగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కొట్లాడి ప్రాజెక్ట్ లు తెచ్చింది మేమైతే, అప్పనంగా ఇచ్చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు..మంగళవారం కృష్ణా జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాల నిర్వహణ బాధ్యత కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు అప్పగించడాన్ని నిరసిస్తూ నేడు నిర్వహించే చలో నల్లగొండ బహిరంగ సభకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా 4500 మంది నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు ప్రైవేట్ వాహనాలు, బస్సులలో తరలివెళ్లారు..ఎమ్మెల్యే కూడా కార్యకర్తలతో కలిసి నల్గొండ సభకు బయలుదేరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ..కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్రంలో పదేళ్ల కెసిఆర్ పాలనలో సుభిక్షంగా ప్రజలందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు..అదేవిధంగా ముఖ్యంగా రైతాంగానికి నీరు కరెంటు అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కృష్ణ జిల్లా ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందన్నారు..

-తెలంగాణ సాధన కోసం నీళ్లు నిధులు నియామకాలు కోసం 2001 నుంచి 2014వరకు ఉద్యమం జరిగినా.. 2014 నుంచి 2024 తెలంగాణ పునఃనిర్మాణం తీరు జరిగిన నీళ్ల గురించి ఎవరికి లొంగిపోలేదు.ఎవరికి మనం కూడా అమ్ముడుపోలేదు..

-బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో అనేక ప్రాజెక్ట్ లను నిర్మించి తెలంగాణ రాష్ట్రాన్ని సశ్య శామలం చేసింది..ఏది మినిట్స్ లో రాసిన సమావేశంలో రాసిన తొమ్మిది ఏళ్లల్లో మా సమయంలో ప్రాజెక్టులు ఇవ్వలేదు..కానీ నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ 2 నెలలలోనే కృష్ణా జలాలా నిర్వహణను అప్పనంగా కేఆర్ఎంబీ కి అప్పాజెప్పి తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసింది.

-ఇవాళ కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్నా ప్రాజెక్టులన్నింటిని చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లో ఏక పక్షంగా ఆంధ్రాకు ఉపయోగపడే విధంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కృష్ణా జాలాలా నిర్వహణను కేఆర్ఎంబీకి అప్పజెప్పి ఆ పాపాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పై మోపే ప్రయత్నం చేస్తున్నాడు.

-నల్లగొండ లో కేసిఆర్ నాయకత్వం లో నిరసన సభ పెట్టగానే భయపడి హడావిడిగా అసెంబ్లీ సమావేశాలలో అప్పాజెప్పబొమని తీర్మానం చేశారు.

-బచావత్ ట్రిబ్యునల్, బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ చెప్పిన ప్రకారం కృష్ణా పరివాహక ప్రాంతం లో తెలంగాణ భూమి ఎంతున్నది, కరువు ప్రాంతాలు, నీటి అవసరాలు ఎంతున్నది చూసి 50-50 శాతం లేదా 62-38 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్...

-2014 లో 22 మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 3 కోట్ల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని పండించాం..

-2014 వరకు మనకు ఉన్న 811 టీఎంసీల్లో ఏపీలో ప్రాజెక్టులవారీగా ఎంత వినియోగం ఉన్నది? తెలంగాణలో ఎంత ఉందో లెక్కతీసి దీని ఆధారంగా ఏపీకి 512, తెలంగాణకు 299 కేటాయించారు. ఇది కేవలం వినియోగం ఆధారంగా చేసింది మాత్రమే. నీటి పంపకాల ఆధారంగా చేయలేదు. దీన్ని పట్టుకొని 299 టీఎంసీలు అంటూ రాద్ధాంతం చేస్తున్నారు..

-ఆనాడు పోతిరెడ్డిపాడు కు పొక్క పెట్టించింది కూడా కాంగ్రెస్ పార్టీనే..ఆరోజు పోతిరెడ్డిపాడు కోసం పేగులు తెగేదాకా కొట్లాడింది తామేనని, 40 రోజులు సభను స్తంభింపజేసినట్టు గుర్తుచేశారు..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను అప్పనంగా అప్పజెప్పుతుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు.-కేంద్రం నుంచి తెలంగాణ సాగునిటీ హక్కులను కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ఉద్యమిస్తుంది.

## వేయి స్తంబాల గుడి మండపం మరమ్మతు పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీ రుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పూర్తయ్యాయనీ.కొన్ని స్తంభాలను కొత్తగా నిర్మించడం జరిగిందనీ ఫిబ్రవరి చివరి వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం చేస్తామని. తెలంగాణలో రామప్ప దేవాలయాన్ని రూ. 60 కోట్లతో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామనిదేవాలయంలో ధ్వంసమైన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా నిర్మితమవుతోందనీ వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నామని ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్ లు, బోట్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించామని ములుగులో సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభం చేయనున్నారు.తాత్కాలికంగా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి ఈ సంవత్సరం కోర్సులను ప్రారంభిస్తామనిసమ్మక్క-సారక్క జాతరలో ట్రైబల్ కు సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేశామనిప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారక్క జాతర.కేంద్ర ప్రభుత్వం తరపున సమ్మక్క-సారక్క జాతరలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమం లో వరంగల్ మాజీ మేయర్ డా,రాజేశ్వర్ రావు,బిజెపి శ్రేణులు ఎర్రబెల్లి ప్రదీప్, రావు, పద్మ,రవి, పాండురంగారావు, తదితరుల పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్లు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

త్వరలో జరిగే లోకసభ ఎన్నికల నేపధ్యంలో 15- వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్దన్న పేట, పరకాల, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, భూపాలపల్లి నియోజక వర్గాల అసంబ్లీ సెగ్మెంట్ లకు చెందిన కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్ల గురించి క్షేత్ర స్థాయి లో పరిశీలించి అధికారులకు తగు సూచనలిస్తున్న వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ లు. పాల్గొన్న అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖేడే, మహేందర్ జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ద శుక్లా, ఆర్డీఓ లు వాసు చంద్ర, తహశీల్దార్లు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మెడిగడ్డ ప్రాజెక్ట్ పరిశీలన కై కాళేశ్వరం కు బయలుదేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంట్ రెడ్డి మార్గమధ్యంలోని ఎన్. ఎస్. ఆర్ హెూటల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్క ను అందజేశారు.

## నేడు మేడిగడ్డకు అఖిల పక్ష ఎమ్మెల్యేలు ప్రాజెక్ట్ లోపాల పరిశీలన



**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, దానిపై విజిలెన్స్ విచారణ ఆ తర్వాత పరిణామాల గురించి అందరికీ తెలిసిందే..ఈ నేపథ్యంలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను మేడిగడ్డకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రజాప్రతినిధుల బృందం ఇవాళ సందర్శించనుంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బస్సుల్లో అక్కడికి వెళ్లనున్నారు. అఖిలపక్ష ఎమ్మెల్యేల మేడిగడ్డ టూర్ షెడ్యూల్ ఇదే ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కాగానే.. 10.15 వరకు సభలో పాల్గొంటారు. అనంతరం అసెంబ్లీ నుంచి బస్సుల్లో నేరుగా మేడిగడ్డకు బయలుదేరి మధ్యాహ్నం 3 గంటల వరకు అక్కడికి చేరుకుంటారు. రెండు గంటలపాటు సైట్ విజిట్ ఉంటుంది. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజంటేషన్ (పీపీటీ) ఉంటుంది. కార్యక్రమం పూర్తయ్యాక సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్కు తిరిగి రానున్నారు. నిర్మాణ లోపాలు ఎత్తి చూపేందుకు మేడిగడ్డ బ్యారేజీని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరినీ ప్రభుత్వ ఖర్చుతో తీసుకెళ్తామని శాసనసభలో సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందుకోసం 40 బస్సులను ఏర్పాటు చేశామన్నారు.

## వానరాలకు ఆహారాన్ని అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

ఆకలితో అలమటిస్తున్న కోతులకు (వానరాలకు) ఆహారాన్ని (అరటి పండ్లు)అందించి దాతృత్వం చాటుకున్నారు మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, మంగళవారం మూగ జీవాలకు (కోతులకు) అరటి పండ్లు అందించి సహృదయాన్ని చాటుకున్నారు,తస్లీమా మంగళవారం ఉదయం ఆఫీసు వెళుతున్న సమయంలో మహబూబాబాద్ సమీపంలో ఆహారం దొరకక ఉన్న మూగ జీవాల వేదనను చూసిన తస్లీమా అరటి పండ్లను తెప్పించి స్వయంగా వానరాలకు అందించారు,మూగ జీవాల



ఆకలిని తీర్చడం ఎంతో ఆనందంగా ఉందని తస్లీమా అన్నారు,మనుషులకు ఆకలి వేస్తే అడుగుతారని, కానీ నోరు లేని మూగ జీవాలు అడగలేవని,మనమే అర్థం చేసుకొని వాటికి ఆహారాన్ని అందించాలని తస్లీమా తెలిపారు,ప్రకృతి వైరీత్యాలతో చెట్లు లేక కోతులు,పక్షులు ఆహారం దొరకక విలవిలలాడుతున్నా యని, ఆకలితో అలమటిస్తు రోడ్లపై తిరుగుతున్న మూగ జీవాల ఆకలిని తీర్చి మానవత్వం చాటుకోవాలని తస్లీమా కోరారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# అక్కచెల్లెమ్మల పోరాటం



ఆకాశంలో సగం..అవనిలో సగం%ౌ%అనంతకోటి నక్షత్రాల్లో సగం అని అనేక ఉపమానాలు చెప్తాం అవని అంతా పరివ్యాప్తమైన మహిళల గురించి. కుటుంబం కోసం వారు చేసే త్యాగం, కష్టం నిరుపమానం. మార్పు కోసం జరిగే పోరాటాల్లో, ప్రపంచ గతిని మార్చిన విప్లవాల్లో.. ఆమె పాత్ర అనంతం. ఆమె లేనిదే ఇంటా బయటా ఒక్క రోజూ గడవదు. ఆమె శ్రమ లేనిదే ఒక్క పనీ జరగదు. ఆమె చెమట చిందనిదే చెట్టు, చెలక పండదు. 'నేను చెమట బిందువుని/ కండల కొండల్లో ఉదయించే లోక బంధువుని/ గుండెలతో నాకు దోస్తీ/ నేనుండేది బాధల బస్తీ' అంటారు శేషేంద్ర శర్మ.

వీధులు శుభ్రపరిచే మున్సిపల్ కార్మికులు, ఇల్లిల్లు తిరిగి ప్రజల ఆరోగ్య సమాచారాన్ని వాకబు చేసే ఆశాలు, చిన్నారుల ఆలనాపాలనా చూసే అంగన్వాడీల నుంచి ఉన్నత పదవుల్లో వుండే మహిళల వరకు అందరూ అభివృద్ధిలో భాగస్వాములే. వారి శ్రమ, తెలివి, తెగువ లేనిదే ప్రగతి చక్రం ముందుకెళ్ళదు. ఈ చిరుద్యోగుల వేతనాల్లో వ్యత్యాసం, జెండర్ వివక్ష మానవ చరితకే అవమానకరం. సమాన పనికి సమాన వేతనం వారి హక్కు. 'స్త్రీల హక్కులను ఉల్లంఘించడం అంటే మానవతావాద హక్కులను ఉల్లంఘించడమే' అంటాడు ప్రముఖ నాటక రచయిత ఇబ్సెన్. శ్రమకు తగ్గ ఫలితాన్ని డిమాండ్ చేయడం వారి హక్కు.

గ్రామాల్లో అన్నీ తామై సేవలందిస్తున్న ఆశాలు, అంగన్వాడీల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. నెల జీతం వస్తే తప్ప పూట గడవని వీరికి ఇచ్చే అరకొర వేతనాలు కూడా సమయానికి రావు. పరిపాలనలో ఏ ప్రభుత్వం ఉన్నా ఈ స్కీమ్ వర్కర్ల బతుకుల్లో ఎలాంటి మార్పు ఉండట్లేదనేది అనుభవైక సత్యం. అమ్మ కడుపులోని బిడ్డ మొదలు అవ్వ వరకు అందరికీ ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మాట తప్పం-మడమ తిప్పం అని, అక్కచెల్లెమ్మల సాధికారతే లక్ష్యమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం%ౌ%అదే అక్క చెల్లెమ్మలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నది. కనీస వేతనం, సెలవులు, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవులు వంటి కనీస అవసరాలను డిమాండ్ చేసినా పట్టించుకోవడంలేదు. 'నా దేశంలోనే నా గొంతు పరాయిదయిపోయింది. ఇక్కడ నేను అరచిన అరుపు ఆకాశంలోకి వెళ్లి ఎక్కడో ఇరుక్కుపోతుంది. తిరిగి రానే రాదు' అంటారు గుంటూరు శేషేంద్ర శర్మ. నెలకు రూ.10 వేల లోపు ఆదాయం ఉన్న అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం%ౌ%ఆశాలకు, అంగన్‌వాడీలకు మాత్రం అమలు చెయ్యటంలేదు. అంతకు ముందున్న తెల్ల కార్డులతోపాటు వారి కుటుంబ సభ్యులకు అందే పెన్షన్లను సైతం రద్దు చేస్తున్నారు. ఏమంటే ంరు ప్రభుత్వోద్యోగులు అంటున్నారు. కాని, ప్రభుత్వోద్యోగులకుండే ఏ బెనిఫిట్లు వారికి ఇవ్వడం లేదు. 'మా మొర ఆలకించండి మహాప్రభో..' అని రోడ్డెక్కినాకే సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు.నయా ఉదారవాద ఆర్థిక విధానాల నేపథ్యంలో మహిళల శ్రమ పాత్ర, శ్రమ దోపిడీ మరింత పెరిగింది. దానికి అతి పెద్ద ఉదాహరణ-ఆశాలు, అంగన్వాడీలే. మహిళలకు వైద్యసేవలు అందించడానికి ఆశాలు రాత్రి పగలు తేడా లేకుండా ఇల్లిల్లూ తిరుగుతుంటారు. కరోనా సమయంలో ఫ్రంట్‌లైన్ వారియర్లుగా నిలబడి తమ ప్రాణాలకు తెగించి పోరాడిన ఈ మహిళామ తల్లులను అన్ని ప్రభుత్వాలూ చులకన భావంతోనే చూస్తున్నాయి. గుర్రాలతో తొక్కించినా, వాటర్ కెనాన్‌లు ప్రయోగించినా వెరవని యోధులు అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు. నిరంతరం ప్రజలతో మమేకమౌతూ-ప్రజల్లో తిరుగుతూ ప్రజాసేవలో తలమునకలవుతున్న ఈ చిరుద్యోగుల కనీస డిమాండ్లను తీర్చడం ప్రభుత్వ ధర్మం. వీరి పట్ల అవమానకరంగా వ్యవహరించడం విజ్ఞత కాదు. 'నీ అహంకారానికి మా సహనం సలాం అన్నంతవరకే/ నీ అధికారానికి బానిసలమై మేము గులాం అన్నంతవరకే/ ఒక్కసారి తిరగబడితే నీవు తట్టుకోలేవు' అంటారో కవి. స్పందించని పాలకులపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం ఉగ్రరూపం దాల్చితే-తట్టుకోవడం ఎవరివల్లా కాదు. ఇప్పటికైనా వారి వేదనను, అసంతృప్తిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. 'ఎఱుకలేని దొరల నెన్నాళ్లు కొలిచిన/ బ్రతుకు లేదు వట్టి భ్రాంతిగాని' అన్న తెలివిడి ప్రజలకు వచ్చిన తెల్లారే ఏ ప్రభుత్వానికైనా చెల్లుచీటి రాసేస్తారు.

# బేర్‌మన్న బ్యాంకింగ్ షేర్లు

**మెటల్ షేర్లూ అమ్మకాల ఒత్తిడిలోనే**

**లాభాల స్వీకరణ వైపు మదుపరులు**

**నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు**

**సెన్సెక్స్ 523, నిఫ్టీ 166 పాయింట్లు పతనం**

**ముంబై,**

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం సూచీలు లాభాల్లోనే మొదలైనా.. సమయం గడుస్తున్నకొద్దీ నష్టాల్లోకి జారుకున్నాయి. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేయగా.. బ్యాంకింగ్, మెటల్ రంగాలు, కొన్ని చమురు షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. హెవీ వెయిట్ షేర్ రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా ఇన్వెస్టర్లను ఆకట్టుకోలేకపోయింది. ఫలితంగా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 523 పాయింట్లు లేదా 0.73 శాతం క్షీణించి 71,072.49 వద్ద నిలిచింది.అయితే ఒకానొక దశలో సూచీ 71,756.58 పాయింట్లకు పెరిగినా నిలబడలేకపోయింది. అలాగే మరో దశలో 70,922.57 పాయింట్లకు పడిపోయినా తిరిగి కోలుకున్నది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 166.45 పాయింట్లు లేదా 0.76 శాతం పతనమై 21,616.05 వద్ద స్థిరపడింది. 'ఫార్మా, ఐటీ రంగాలు మినహా అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనైతే ఇది మరింతగా ఉన్నది. మదుపరులు దాదాపు అన్ని పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లను అమ్మకానికి పెట్టారు' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రిసెర్చ్ అధిపతి వినోద్ నాయర్ అన్నారు.

**రంగాలవారీగా..**

క్యాపిటల్ గూడ్స్, కమోడిటీస్, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాల షేర్లు కుప్పకూలాయి. వీటిలో యుటిలిటీస్ సూచీ గరిష్ఠంగా 3.60 శాతం పడిపోయింది. రియల్టీ 3.01 శాతం, పవర్ 2.90 శాతం, ఇండస్ట్రియల్స్ 2.92 శాతం, ఎనర్జీ 2.80 శాతం, మెటల్ 2.73 శాతం, చమురు-గ్యాస్ 2.56 శాతం చొప్పున క్షీణించాయి. కంపెనీలవారీగా.. టాటా స్టీల్ అత్యధికంగా 2.76 శాతం నష్టపోయింది. ఎన్టీపీసీ 2.72 శాతం, ఎస్బీఐ 2.26 శాతం మేర దిగజారాయి. ఇండస్ఇండ్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 3.16 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 2.62 శాతం చొప్పున క్షీణించాయి.

**గ్లోబల్ మార్కెట్లలో..**

అంతర్జాతీయ మార్కెట్ల విషయానికొస్తే.. ఆసియా దేశాల సూచీల్లో జపాన్, చైనా లాభాల్లో ముగిశాయి. హాంకాంగ్ మాత్రం నష్టపోయింది. ఐరోపా మార్కెట్లలో ఫ్రాన్స్, జర్మనీ సూచీలు లాభాల్లో.. బ్రిటన్ సూచీ నష్టాల్లో ఉన్నది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.50 శాతం తగ్గి 81.78 డాలర్లుగా ట్రేడ్ అయ్యింది. ఇక విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) శుక్రవారం భారతీయ ఈక్విటీ మార్కెట్లలో రూ.141.95 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసినట్లు ఎక్స్ఛేంజీ గణాంకాలు చెప్తున్నాయి. నాడు సెన్సెక్స్ 167.06 పాయింట్లు, నిఫ్టీ 64.55 పాయింట్లు పెరిగిన విషయం తెలిసిందే.

# టాప్-5 ఈవీలివే



**రూ.11- 40 లక్షల లోపు ధర కలిగిన మాడళ్లు ఈ ఏడాదిలో మార్కెట్లోకి విడుదల చేసిన సంస్థలు**

**న్యూఢిల్లీ,**

ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ వాహనాలకు పెద్దపీట వేసిన కొనుగోలుదారులు ఇక ఎలక్ట్రిక్ వాహనాలపై దృష్టి సారిస్తున్నాయి. ఇంధన ధరలు గరిష్ఠ స్థాయిలో ఉండటంతో కొత్తగా కార్లను కొనుగోలు చేసేవారు ఈవీలకు ఓటు వేస్తున్నారు. ఇటీవలకాలంలో వీటి అమ్మకాలు



టాప్‌గేర్‌లో దూసుకుపోతుండటంతో ఆటోమొబైల్ సంస్థలు కూడా వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. దీంట్లోభాగంగా నూతన సంవత్సరంలో రూ.11 లక్షల నుంచి రూ.40 లక్షల లోపు ధర కలిగిన టాప్-5 ఎలక్ట్రిక్ కార్లు ఇవే..

## మహీంద్రా ఎక్స్‌యూవీ ఈ8

మహీంద్రా అండ్ మహీంద్రా దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మధ్యస్థాయి, ఎక్స్‌యూవీ 700ని ఈవీ రూపంలో ఎక్స్‌యూవీ.ఈ8ని అందుబాటులోకి తీసుకురాబోతున్నది. రెండు బ్యాటరీలు 60 కిలోవాట్లు, 80 కిలోవాట్ల బ్యాటరీ సామర్థ్యం కలిగిన ఈ మాడల్ రూ.35-40 లక్షల మధ్యలో ధర ఉండనున్నది.

## సిట్రాయిన్ సీ3ఎక్స్

సిట్రాయిన్ సెడాన్ సీ3ఎక్స్‌ను ఎలక్ట్రిక్ వెర్షన్‌లో విడుదల చేయబోతున్నది. ఈ ఏడాది చివర్లో అందుబాటులోకి రానున్న ఈ కారు ధర రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల మధ్యలో ఉండనున్నది. 44 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 350 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. ఆరు వరకు ఎయిర్‌బ్యాలలు, రివర్స్ కెమెరా వంటి ఫీచర్స్‌తో రూపొందించింది.

## మారుతి సుజుకీ ఈవీఎక్స్

మారుతి సుజుకీ తన తొలి ఈవీ మాడల్‌ను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నది. ఈ ఏడాది చివర్లో అందుబాటులోకి రానున్న ఈ ఎస్‌యూవీ మాడల్ ఆటో ట్లైమేట్ కంట్రోల్ వంటి అధునాతన ఫీచర్స్‌తో తయారు చేస్తున్నది. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఈఎస్‌సీ, డ్రైవర్ అసిస్టెన్స్ ఫీచర్, ఆటో ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్ కలిగిన ఈ కారు రూ.22 లక్షల నుంచి రూ.28 లక్షల మధ్యలో ధర ఉండొచ్చును.

## టాటా పంచ్ ఈవీ

టాటా మోటర్స్.. సరికొత్త ఈవీని అందుబాటులోకి తీసుకొచ్చింది. 10.25 అంగుళాల టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే కలిగిన ఈ మాడల్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, 360 డిగ్రీలు తిరిగే కెమెరా, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 421 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ కారు రూ.11 లక్షల నుంచి రూ.15.5 లక్షల గరిష్ఠ స్థాయిలో లభించనున్నది.

## టాటా కర్వ్..

టాటా సరికొత్త ఈవీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈవీల పరిధిని మరింత విస్తరించే ఉద్దేశంలో భాగంగా నూతన కర్వ్ ఈవీ మాడల్‌ను తీర్చిదిద్దింది. 30 కిలోవాట్ల నుంచి 40.5 కిలోవాట్ల బ్యాటరీ సామర్థ్యంతో ఈ మాడల్‌ను తయారు చేసింది. సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్న ఈ మాడల్ రూ.20-25 లక్షల ధరల్లో లభించనున్నది.



# రూ.231 లక్షల కోట్లు

**దేశంలోని టాప్ 500 ప్రైవేట్ సంస్థల విలువ**

**భారత జీడీపీలో 71 శాతానికి సమానం**

**హురున్-యాక్సిస్ రిపోర్టులో వెల్లడి**

**రూ.15.65 లక్షల కోట్లతో రిలయన్స్ టాప్**

**ముంబై,**

దేశంలోని టాప్ 500 ప్రైవేట్ రంగ సంస్థల విలువ రూ.231 లక్షల కోట్లు (2.8 ట్రిలియన్ డాలర్లు)గా ఉన్నట్టు సోమవారం విడుదలైన హురున్ ఇండియా-యాక్సిస్ బ్యాంక్ 2023 అత్యంత విలువైన సంస్థల జాబితా స్పష్టం చేసింది.ఇది సౌదీ అరేబియా, స్విట్జర్లాండ్, సింగపూర్ దేశాలన్నిటి జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. అలాగే భారత జీడీపీ విలువలో 71 శాతానికి సమానమని కూడా ఈ రిపోర్టు పేర్కొన్నది. ఇక గత ఏడాదికిగాను వచ్చిన ఈ నివేదికలో స్టాక్ మార్కెట్లలో నమోదైనవి, కాని కంపెనీలూ ఉన్నాయి.

**మూడోసారి రిలయన్సే**

ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) దేశంలోనే అత్యంత విలువైన ప్రైవేట్ రంగ సంస్థ అని తాజా రిపోర్టు పేర్కొన్నది. నిరుడు అక్టోబర్ నాటికి దీని విలువ రూ.15.65 లక్షల కోట్లుగా ఉన్నది. దీంతో వరుసగా మూడో ఏడాదీ రిలయన్స్‌కే అగ్రస్థానం దక్కింది.రూ.12.4 లక్షల కోట్లతో రెండో స్థానంలో దేశీయ ఐటీ రంగ దిగ్గజం టీసీఎస్ ఉండగా, రూ.11.3 లక్షల కోట్లతో మూడో స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఉన్నది. హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విలీనం ఇందుకు కలిసొచ్చినట్టు హురున్ ఇండియా ఎండీ అనాస్ రెహ్మాన్ జునైద్, యాక్సిస్ బ్యాంక్ ఎండీ అమితాబ్ చౌధరి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

**ముంబై టాప్**

ఈ టాప్ 500 ప్రైవేట్ రంగ సంస్థలు దేశంలోని 44 నగరాలకు చెందినవి. అయితే ఇందులో అత్యధికం దేశ వాణిజ్య రాజధాని ముంబైకి చెందినవే. 156 ఉన్నాయి. బెంగళూరుకు చెందినవి 59 ఉండగా, న్యూఢిల్లీకి చెందినవి 39 ఉన్నాయి. కాగా, వాల్యూ క్రియేటర్లలో సుజ్లాన్ ఎనర్జీ వాల్యూ గ్రోత్ గరిష్ఠంగా 436 శాతంగా ఉన్నది. మేఘా ఇంజినీరింగ్ వాల్యూ గ్రోత్ 150 శాతం. జాబితాలో 76 ఆర్థిక సేవల సంస్థలున్నాయి. తర్వాతి స్థానంలో ఆరోగ్య సంరక్షణ (58), కన్జ్యూమర్ గూడ్స్ (38) రంగాల కంపెనీలున్నాయి.

దేశంలోని టాప్ 500 ప్రైవేట్ రంగ సంస్థల్లో పనిచేస్తున్నవారు 70 లక్షలపైనే.

భారత్‌లోని ఉద్యోగుల్లో ఇది 1.3 శాతానికి సమానం.

437 సంస్థల బోర్డుల్లో మహిళలున్నారు.




జాబితాలో అత్యంత ప్రాచీన సంస్థ ఈఐడీ-పర్రీ. 235 ఏండ్ల కింద మొదలైంది.

ప్రారంభమై పదేండ్లు కాకున్నా భారతీయ టాప్ 500 ప్రైవేట్ సంస్థల్లో చోటు దక్కించుకున్నవి 52.

మళ్లీ టాప్ 10లోకి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కొటక్ మహీంద్రా బ్యాంక్.

28వ స్థానంలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్

2022తో పోల్చితే పెరిగిన 342 సంస్థల విలువ. రెట్టింపైన 18 సంస్థల విలువ.


నిరుడు రూ.1,000 కోట్ల విలువ పెరిగిన సంస్థలు 250 ఉండగా, రూ.10,000 కోట్లు పెరిగినవి 75.

రూ.లక్ష కోట్లు పెరిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, ఐటీసీ విలువ.

# భువి నుంచి దివికి.. భూటాన్!

'సంవత్సరానికోసారి భూటాన్ వెళ్లగలిగిన వారు ఈ భూమ్మీద అదృష్టవంతులు' అంటారు ఓల్గా. ఆ అదృష్టాన్ని వెతుక్కుంటూ ముప్పై నుంచి అరవై అయిదేళ్ల వయసున్న మరో పదకొండుమంది మహిళలతో కలిసి వారంరోజుల భూటాన్ యాత్రకు బయల్దేరాను.హైదరాబాద్‌లో ఫ్లయిట్ ఎక్కి రెండున్నర గంటల తర్వాత వెస్ట్ బెంగాల్‌లోని 'బాగ్ డోగ్రా'లో దిగి.. జీప్‌లో మూడు గంటలు ప్రయాణించాక.. ఇండియా %--% భూటాన్ సరిహద్దు చేరుకున్నాం. రెండుదేశాలను వేరుచేసే విభజన రేఖను చూడటం నాకిదే మొదటిసారి. నేను నిల్చున్న ఆ రెండడుగుల నేలకు.. ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఒకవైపు ప్రపంచంలోనే అతి తక్కువ జనసాంద్రత కలిగిన ఆకలీ అలజడులూ లేని చిన్నదేశం మరో వైపు ఉన్నాయన్న ఆలోచనే నాలో భావోద్వేగాన్ని కలిగించింది. బోర్డర్ మీదే 'ఆన్-అరైవల్ వీసా' తీసుకుని, ఎదురుగుండా ఉన్న పక్క దేశపు హెూటల్‌కు చేరుకున్నాం. అక్కడే భోజనం చేసి నిద్రపోయాం.





## థింపూ యాత్ర

ఉదయాన్నే మా బస్ డ్రైవర్ 'సంగీ వాంగీ', టూర్ గైడ్ 'నోర్బూ' మమ్మల్ని 'కుజూ జంపోలా' (గుడ్ మార్నింగ్) అని పలకరించాక.. అందరం మినీ బస్‌లో భూటాన్ రాజధాని థింపూ బయల్దేరాం. మామూలుగా బోర్డర్ నుంచి థింపూ వెళ్లడానికి అయిదు గంటలు చాలు. కానీ, ముందురోజు వర్షానికి కొండరాళ్లు దొర్లడంతో మా ప్రయాణం మందకొడిగా సాగింది. కనుచూపుమేరా దూది పింజల్లా మేఘాలు. నిటారుగా ఆకాశాన్నంటుతున్న పొడవైన చెట్లు. నల్లటి పాము మెలికల్లాంటి తారురోడ్డు. ప్రయాణం నయన ప్రియం అయినపుడు.. కాళ్లు మాత్రం కుదురుగా ఉంటాయా! అరవైలలో ఉన్నవాళ్లు కూడా ఇరవైలలోకి దూకేశారు. పాటలు, డ్యాన్సులు, నవ్వులు, కేరింతలు. వాంగ్ వేసిన సడన్ బ్రేక్‌తో ఈలోకంలోకి వచ్చిపడ్డాం. 'ఏంటా!?' అని దిగి చూస్తే.. రోడ్డుకు అడ్డంగా పెద్దపెద్ద బండరాళ్లు. రోడ్డు 'సాఫ్' చేయడానికి చాలా టైమ్ పడుతుందన్నారు. రూటు మార్చి, బస్సు థింపూ చేరేసరికి ఇంకో రెండుగంటలు ఎక్కువ పట్టింది. అలా మొదటిరోజు మొత్తం ఒక 'రోడ్ ట్రిప్'లా ముగిసిపోయింది.

## చలో డోర్ డెన్మా..

రెండోరోజు ఉదయమే థింపూకి దక్షిణం వైపు ఉన్న బుద్ధుడి విగ్రహం 'డోర్ డెన్మా' చేరుకున్నాం. 169 అడుగుల ఎత్తుతో బంగారు పూతతో ఉన్న భారీ కంచు విగ్రహం అది. మేఘావృతమైన ఎత్తయిన కొండల మధ్య నీరెండ తాకిడికి పసిడికాంతులతో మెరిసిపోతున్న బుద్ధుణ్ని చూడటానికి రెండు కళ్లూ చాలలేదు. పాలనురగలాంటి మేఘాలు బుద్ధుణ్ని ఆలింగనం చేసుకోవడానికి చేతులు చాపుతున్నాయా? లేక ఆ బుద్ధుడే మేఘాల్లోకి చొచ్చుకుపోతున్నాడా!? అన్నట్టున్న ఆ తథాగతుడి రూపాన్ని చూసి తరించడమే తప్ప.. వర్ణించనలవి కాదు. అసంకల్పితంగా వజ్రాసనం వేసుకుని కాసేపు ధ్యానముద్రలోకి వెళ్లి పరిసరాల్ని మర్చిపోయాను. ఎవరో తట్టి లేపితే అక్కణ్నుంచి మెట్లెక్కి లోపలికి వెళ్లాను. మిరుమిట్లు గొలిపే బంగారుపూతతో చేసిన.. లక్షకు పైగా ఉన్న బుద్ధుడి మినియేచర్ విగ్రహాలను చూసేసరికి మతిపోయింది. అక్కణ్నుంచి దగ్గర్లోనే జరుగుతున్న థింపూ శెచు పండుగ సంబురాన్ని చూడటానికి వెళ్లాం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్‌లో మూడురోజుల పాటు జరిగే అతిపెద్ద ఉత్సవం అది. మేం వెళ్లిన తేదీల్లో ఆ వేడుక రావడం.. నిజంగా మా అదృష్టమే! బౌద్ధ సన్యాసుల ప్రార్థనలు, నృత్య ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణ. పసిపిల్లల నుంచి పండుముసలి వరకు.. వేలాదిమంది రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో, పుష్పాలంకరణలతో ఆడుతూ పాడుతూ ఉంటే.. పూలసింగిడి నేల మీదికి దిగి నాట్యం చేస్తున్నట్టుగా అనిపించింది. ఇంతలో సన్నని తుంపర్లతో కూడిన జల్లు మొదలయింది. అన్ని వేలమంది ఉన్నా కూడా ఎక్కడా గోల, తోపులాట లేకుండా క్రమశిక్షణతో ఉండటం చూసి ఆశ్చర్యపోయాను.



## 'సింప్లీ' సూపర్బ్

అక్కణ్నుంచి సింప్లీ భూటాన్ మ్యూజియం చేరుకున్నాం. లోపల చుట్టూ గుడిసెలాంటి దాంట్లో మమ్మల్ని కూర్చోబెట్టి చిన్నకప్పుల్లో సంప్రదాయ వైన్ సర్వ్ చేశారు. మ్యూజియంలో ఒక్కో అర దాటుతుంటే.. అక్కడి గ్రామీణ జీవన విధానం, వంటగది సామాన్లు, ఆహారపు అలవాట్ల గురించి వివరించాడు నోర్బూ. తర్వాత మాకు అల్పాహారం వడ్డించి, సంప్రదాయ నృత్యాన్ని ఏర్పాటుచేశారు. కాసేపయ్యాక మేం కూడా వారితో జతకలిసి చిందులు వేశాం. మా తర్వాతి డెస్టినేషన్.. పునాఖా. రెండుగంటల ప్రయాణం. "పదినిమిషాలు నడవగలిగిన వాళ్లు రండి, సస్పెన్షన్ బ్రిడ్జ్ చూడొచ్చు" అని చెప్పాడు నోర్బు. ఓ కిలోమీటర్ నడిచి రంగు రంగుల జెండాలు కట్టిన సన్నటి పొడవైన సస్పెన్షన్ బ్రిడ్జ్ దగ్గరికి చేరుకున్నాం. ఉక్కు, చెక్క పలకలతో నిర్మితమైన ఆ వంతెన ఎక్కగానే ఒకలాంటి స్ప్రింగ్ మూమెంట్‌తో భలే థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఈ వంతెన కిందుగా పారే నది పేరు.. పోచు. దీన్ని తండ్రి నది అనీ, మరొకచోట పారే మోచు (భూటాన్‌లోని అతి పెద్ద నది)ని 'తల్లి నది' అని అంటారట. ఈ పోచు-మోచుల సంగమ నది.. 'పునా సంగ్ చూ' కూడా చూశాం.అక్కడ బస్సెక్కగానే "ఇప్పుడు మిమ్మల్ని ఒక అద్భుతమైన చోటికి తీసుకెళ్తున్నాం. అక్కణ్నుంచి మీకు కదలాలని కూడా అనిపించదు" అని ఊరించసాగాడు నోర్బూ. అదేంటా అన్న ఎక్సయిట్మెంట్‌లో ఉండగానే బస్సు ఆగింది. పొలోమంటూ దిగి తలోదిక్కూ పోయాం. 'డోచులా' అనే పర్వత మార్గంలో మంచు ఆవరించిన నూట ఎనిమిది 'స్మారక స్థూపాల' వరుస ఎంతో మనోహరంగా కనిపించింది. వాటి మీదున్న రంగురంగుల కళాత్మక నిర్మాణాల నుంచి కన్ను తిప్పుకోవడం అసాధ్యం. ఇది థింపూ-పునాఖా రహదారిపై ఉంది. ఇక్కడే బొటానికల్ పార్క్, లఖాంగ్ అనే మోనాస్ట్రీ కూడా చూశాం.

అదిగదిగో.. హిమాలయం

అక్కణ్నుంచి వెనుదిరిగి, ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి నా మనసు, కళ్లూ పారాచూట్‌లాగా విచ్చు కున్నాయి. ఆకుపచ్చ, నీలి, తెలుపు రంగుల్లో తైలవర్ణ చిత్రరాజంలా కనిపించాయి హిమాలయాలు. చిన్నప్పటి నుంచి వాటి గురించి గొప్పగా చదివీ చదివీ, వినీవినీ ఎప్పుడెప్పుడు చూస్తానా!? అని ఉవ్విళ్లూరిన 'ది గ్రేట్ హిమాలయాస్' ఒక్కసారిగా కళ్లెదుట కనిపించేసరికి నా గుండె లయ తప్పింది. ఎదురుగా ఉన్న మెట్లమీద కూర్చుని వాటి అందాలను చూస్తూ ఎంతసేపు గడిపానో? పాలనురుగు, లేత, ముదురు నీలి రంగుల టైఅండ్‌డై చీరలా, జలతారు పరదాల్లాగా పరుచుకుని గాలికి రెపరెపలాడుతున్నట్టు కనిపించే ఆ హిమవన్న గాన్ని ఏకాంతంగా చూస్తుంటే ఏదో తెలియని అవ్యక్తాను భూతి, దగ్గరితనం, ఇంకేదో గుబులు. ఆ ఫీలింగ్ మాటల్లో చెప్పలేం. ఆ భారమైన క్షణాలను వదిలి రావడం అంత తేలికేం కాదు. తరువాతి రోజు 'పారో' సిటీకి బయల్దేరాం. దారిలో రోడ్డుకు ఇరువైపులా అమ్ముతున్న కూరగాయలను ఆసక్తిగా చూస్తూ, మక్క కంకులను కొనుక్కుని తింటూ పునాఖా జాంగ్ దగ్గర కాసేపు ఆగి, భూటానీయుల సంప్రదాయ దుస్తులను అద్దెకు తీసుకుని.. వేసుకుని.. ఫొటోలు దిగాం. దగ్గర్లో ఉన్న రెండు 'బౌద్ధ మొనాస్ట్రీ'లను దర్శించుకున్నాం.మా చివరి పాయింట్ 'టైగర్స్ నెస్ట్'. పారో వ్యాలీకి ఎదురుగా ఉన్న క్లిఫ్ సైడ్‌లోని మఠం. ఇదే బౌద్ధుల పరమ పవిత్ర దేవాలయం. వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు. లోపల 'బౌద్ధ దేవత' కొలువై ఉంటుంది. ఈ దేవతే భూటాన్‌కు బౌద్ధాన్ని పరిచయం చేసిందని అంటారు. ఆరో రోజు ఓ ఇంట్లో భూటాన్ సంప్రదాయ వంటకాలను రుచి చూశాం. ఇంట్లోకి వెళ్లగానే ఒక అందమైన స్త్రీ చిరునవ్వుతో వెల్‌కమ్ డ్రింక్ ఇచ్చింది. భూటాన్‌లో మొదటిసారి ఆరోగ్యకరమైన వెజ్, నాన్ వెజ్ వంటకాలతో కూడిన 'స్థానిక భోజనం' చేశాం. చివరిగా పెరట్లో కాసిన ఆపిల్‌కాయల ముక్కలు తిని, స్వచ్ఛమైన గాలిని హృదయం నిండుగా పీల్చుకుని.. ఆమెకు కృతజ్ఞతలు చెప్పుకొని బయటికి వచ్చాం. అప్పుడు చెప్పాడు నోర్బు మాకు.. ఆమె అతని భార్య అని, అది అతని ఇల్లే అని. "ముందు ఎందుకు చెప్పలేదు!?" అంటే.. "మీరు భోజనం ఎలా ఉందో చెప్పాక చెబుదామనుకున్నా!" అని చెణికాడు."భూటాన్ అందమైన దేశం, ఆనందకరమైన దేశం అంటున్నారు కదా.. ఎప్పుడూ ఇలాగే ఉంటుందా!?" అన్న నా ప్రశ్నకు నోర్బు జవాబు.."ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా ఉన్నాం. ఈ మధ్యనే తలుపులు తెరిచి పర్యాటక దేశంగా మారాం. కానీ, ఈ మధ్య వెలుస్తున్న కొత్త కట్టడాలు, నిర్మాణాలు, పర్యాటకుల సందడి చూస్తుంటే.. మాకూ కొంత ఆదుర్దాగానే ఉంది. ఏం అభివృద్ధి జరుగుతుందో, ఎంత విధ్వంసం అవుతుందో!" అతని స్వరంలోని సన్నని విషాద జీర అర్థమై, ఏం మాట్లాడాలో తెలీక మౌనాన్ని ఆశ్రయించి.. అతనికి 'కద్రిన్ చేలా (వీడ్కోలు)' చెప్పి.. దివి నుంచి భువికి తిరుగు ప్రయాణం అయ్యాం.




## రాజువయ్యా..

ఇక్కడ అడుగడుగునా రాజు, అతని కుటుంబం ఫొటోలు కనిపిస్తాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండటం వింతేం కాదు కానీ, ఇళ్లు, హెూటళు ,, దుకాణాల్లో ఎక్కడ చూసినా అవే ఫొటోలు. ఇంత స్వీయారాధన ఏంటా!? అనుకున్నాను. కానీ భూటాన్ ప్రజల హేపినెస్ ఇండెక్స్ చూశాక.. వారికి రాజు పట్ల ఉన్న ప్రేమ అర్థం అయింది. భూటాన్ రాణి 'జెత్సునా పెమా' ఒక విలక్షణమైన, దృఢమైన మహిళ. స్త్రీవాద ఉద్యమాలతోపాటు, శిశు సంరక్షణకు పాటుపడే అనేక అంతర్జాతీయ సంస్థలలో ఆమె క్రియాశీలకంగా పనిచేస్తున్నది.

# సంకల్పం.. సత్కారం

మన దేశానికి మేలు చేసిన మహానుభావులను తలుచుకోవడంలో, గౌరవించుకోవడంలో తెలంగాణ సమాజంలో ఆద్యులు కేసీఆర్. సమర్థులు, త్యాగశీలురు, దివికేగినా, మన మధ్యలో ఉన్నా, ఎక్కడున్నా ఆ కీర్తి శిఖరాలను నేటి, రేపటి తరాల ముంగిట నిలుపగలిగే శక్తిసంపన్నులు కేసీఆర్. దేశాన్ని సుస్థిరం చేసిన దివంగత పీవీ గొప్ప ప్రజ్ఞ గురించి ఏకంగా ఏడాది పాటు సజీవంగా ఉంచడం తెలంగాణను నిలబెట్టిన కేసీఆర్‌కు మాత్రమే సాధ్యమైంది. అందుకు అక్షర సంతకం చేయడంలో 'నమస్తే తెలంగాణ' తోడయింది.బహుశా ఆ ప్రభావం కూడా కేంద్రానికి ప్రేరణ అయి ఉంటుంది. ప్రధానమంత్రి మోదీ, ఎన్డీయే ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించడం వెనుక కేసీఆర్ మనో ముద్ర, అఖండ సంకల్పం ఉండకపోదు. బహుముఖ ప్రజ్ఞాశాలి, అధ్యయన శీలి, సంస్కరణల పితామహుడు, బహు భాషావేత్త, కవి, పండితుడు, రచయిత అనే విశేషణాల మాల



ప్రస్తావన పూర్తి కాకముందే పీవీ ఆటోమేటిక్‌గా ధ్వనిస్తారు. స్ఫురిస్తారు.పీఎం టూ పీఎం దాకా ఆ పీఠాలకే వన్నె తెచ్చిన పీవీ.. ఆ రెండు పదవుల నడుమ పోషించిన విదేశాంగ శాఖ ప్రపంచానికి మన దేశాన్ని సరికొత్తగా పరిచయం చేసింది. ముఖ్యంగా మన తెలంగాణ రేపటి పోరులు కచ్చితంగా ఈ విశేషాలు ఔపోసన పట్టాలి. ఎందుకంటే, మన తెలంగాణలోని కరీంనగర్, ఓరుగల్లు ముద్దుబిడ్డ కాబట్టి. మనో వికాసానికి, జీవన-జన జీవన నైపుణ్యానికి, నాయకత్వ నేర్పరితనం వంటి అనేక ప్రత్యేకతల సమాహారం తన 84 ఏండ్ల జీవన విధానం కాబట్టి. పాములపర్తి వెంకట నరసింహారావు సంక్షిప్తంగా పీవీ. మన తెలంగాణ లీవీ.

కాకతాళీయంగా, యాదృచ్ఛికంగా లేదా దైవ బలం కాబోలు తెలంగాణ సాధకుడే ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో పీవీ శత జయంతి తలుపుతట్టింది. అప్పుడిక ఓ దండేసి, రెండు వాక్కులు చెప్పి ఊరుకునే బాపతా కేసీఆర్! కానేకాదు, ఎవరి దార్శనికత ఏమిటో, దేశానికి, సమాజానికి ఎవరెంత తోడ్పడ్డారో వర్తమాన నేతల్లో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికి తెలుసు? అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేకే సారథ్యంలో కమిటీ వేసి, 2020-21లో పీవీ శత జయంత్యుత్సవాలను ఈతి బాధలు, పచ్చి కరోనా పీడనల కాలంలోనూ సంవత్సరమంతా సుసంపన్నంగా జరిపారు. సమసమాజ కాంతుల దీప స్తంభం పీవీ ఘనతను 'లోకల్ టూ గ్లోబల్ నౌ ఏ డేస్'లో చాటించారు. ఢిల్లీలోనూ పీవీ శక్తియుక్తులను ప్రజ్వలింపజేశారు.

# పాలమూరు ఆలోచించాలె

దశాబ్దాల పాటు ప్రాజెక్టులను నిర్మించే చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ.. 36 ఏండ్ల పాటు

కాంట్రాక్టర్లకు అడ్వాన్స్ పేమెంట్లు ఇచ్చిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. పోతిరెడ్డిపాడుకు

నిర్మించే ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి, ఆ హామీకి చట్టబద్ధత కల్పించలేదు. కానీ, ఆంధ్రా ప్రాంతంలో నిర్మించే పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చే అంశానికి చట్టబద్ధత కల్పించి ఓ రకంగా



ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును నిర్మిస్తే అది కూడా అసంపూర్తే. అట్లాగే 1984లో శంకుస్థాపన చేసిన కల్వకుర్తి ప్రాజెక్టును.. స్వరాష్ట్రం సిద్ధించాక 2014లో పనులు మొదలుపెట్టి.. 2017లో నిర్మాణం పూర్తి చేసుకున్నాం. భీమా, కోయిల్ సాగర్, నెట్టెంపాడు ప్రాజెక్టుల పరిస్థితి కూడా అంతే. వాటిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అసంపూర్తిగా వదిలేస్తే.. ఆ ప్రాజెక్టులను పూర్తి చేసి, స్వరాష్ట్రంలో సాగు, తాగుజలాలు అందించింది కేసీఆర్ సర్కారే.ఉమ్మడి పాలనలో జలయజ్ఞాన్ని ధన యజ్ఞం చేసి ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు తలపెట్టి తట్టెడు మన్ను తీయకుండా


పొక్కపెట్టి నీళ్లు తీసుకుపోతుంటే పదవుల కోసం పెదవులు మూసుకున్నారు ఆనాటి కాంగ్రెస్ నాయకులు. తెలంగాణ ప్రాంతానికి ఇంత అన్యాయం జరుగుతున్నా, మంత్రి పదవుల కోసం పూలు చల్లి, కొబ్బరికాయలు కొట్టి, హారతులిచ్చి, పేపర్‌లో పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు రాసి, అధిష్ఠానం మెప్పుపొందే ప్రయత్నం చేశారు. ఇక్కడ మనం గుర్తుంచుకోవాల్సింది ఆనాడు కేంద్రంలో కూడా కాంగ్రెస్సే అధికారంలో ఉన్నదనే విషయం.

రాష్ట్రం సిద్ధించినంక కృష్ణా నదిపై అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై ప్రతి నీటిబొట్టుకు యుద్ధం చేసి.. సాగు, తాగుజలాల కొరత లేకుండా చేసింది కేసీఆర్ సర్కారే. అంతేకాదు ఆనాటి కేంద్ర ప్రభుత్వం విభజన సమయంలో తెలంగాణలో

తెలంగాణను వంచించింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలలో నిర్మించే ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తున్నది. అయినా కేసీఆర్ సర్కార్ వెనుకడుగు వేయలేదు. మోదీ సర్కార్ రూపాయి ఇవ్వకపోయినా పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతలను దాదాపు 80 శాతం పూర్తి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. కానీ, తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనులను నిలిపివేయడమే కాకుండా కేంద్రానికి అప్పజెప్పేందుకు అంగీకరించింది.ఒక నాడు నీటి చుక్క కోసం కంట నీరు పెట్టిన ప్రాంతం.. 'పల్లె పల్లెన పల్లేర్లు మొలిసే నా పాలమూరులోన..' అని ప్రసిద్ధ కవులు గొంతెత్తి పాడిన ప్రాంతం పాలమూరు. అట్లాంటి ప్రాంతంలో గత పదేండ్లు తాగు నీళ్ల రుచి చూడగలిగినం. ఒక పంట పండించేందుకు వర్షపు చుక్క కోసం ఆకాశం వైపు చూసిన చోట.. కేసీఆర్ పుణ్యమాని రెండు పంటలను సమృద్ధిగా పండించారు రైతన్నలు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత దుశ్చర్యల వల్ల మళ్లా ఆ పాత రోజులు తిరిగి వచ్చి కంటశోశనే మిగిలిస్తున్నది.


# అపురూప కళ.. అరుదైన ప్రదర్శన!

భారతీయ కళాజగత్తు విశ్వజనీనమైంది. అదే సమయంలో తనదైన విశిష్టతనూ కలిగి ఉంటుందనేది తెలిసిందే. ఇది స్థానిక, విదేశీ కళారీతుల సమాగమ ఫలితం. ఈ సమాగమానికి నిలువెత్తు దర్పణం లాంటి కళా ప్రదర్శనకు త్వరలో తెరలేవబోతున్నది. చార్‌సౌ పురానా షహర్ ఓ అపురూపమైన కుంచెల పండుగకు.. అరుదైన కళా సమ్మేళనానికి వేదిక కాబోతున్నది.విశిష్ట సాంస్కృతిక కేంద్రంగా, విశ్వనగరంగా వినుతికెక్కిన హైదరాబాద్ నగరం ఓ బృహత్తర కళా ప్రదర్శనకు దివిటీ పట్టబోతున్నది. 200 మంది కళారంగ దిగ్గజాల కళాకృతులు ఈ మహాప్రదర్శనలో కొలువుదీరనున్నాయి. 2024 ఫిబ్రవరి 17 నుంచి మార్చి 7 వరకు మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో జరిగే ఈ ఆర్ట్ ఫెస్ట్‌కు వినూత్నమైన రీతిలో 'న్యూస్ ఆర్ట్ ఫెస్ట్ 2024' అని పేరుపెట్టారు. నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్.. అంటే ఇంగ్లీష్‌లో నలుదిక్కులు గుర్తుచేసే 'న్యూస్' అనే మాట ఈ భారీ ప్రదర్శన పేరులో ఉండటం దీని విస్తృతిని తెలియజేస్తున్నది. అంతకుముందు ఫిబ్రవరి 12 నుంచి 17వ తేదీ వరకు ఆర్ట్ క్యాంపు



జరుగనున్నది.

ఇండియా ఫైన్‌ఆర్ట్ (ముంబై) ఆధ్వర్యంలో ఈ మహా కళా ప్రదర్శన జరుగుతుంది. ప్రముఖ కళాకారులు డాక్టర్ లక్ష్మణ్ ఏలె, బొల్గమ్ నగేశ్ గౌడ్, ఇండియా ఫైన్ ఆర్ట్ (ముంబై) వ్యవస్థాపకుడు మన్విందర్ దావర్ ఈ కళాప్రదర్శనకు క్యూరేటర్లుగా వ్యవహరిస్తున్నారు.వివిధ కళాధోరణులకు ప్రాతినిధ్యం వహిస్తున్న దేశం నలుమూలలకు చెందిన 200 మందికి పైగా కళాకారులు ఇందులో పాల్గొంటుండటం విశేషం. ఉత్తరాది నుంచి అంజలీ ఇళా మీనన్, శోభా బ్రూటా తదితరులు, దక్షిణాది నుంచి లక్ష్మాగౌడ్ వైకుంఠం, రవీందర్‌రెడ్డి తదితరులు, తూర్పు నుంచి జోగెన్ చౌదరి, సుహాస్ రాయ్, చంద్ర భట్టాచార్య, పశ్చిమం నుంచి రినీ ధుమాల్, రేఖా రాడ్విట్టియా, ఇంద్రప్రమిత్ రాయ్, సురేంద్రన్ నాయర్, వృందావన్ సోలంకి తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారు.హైదరాబాద్ మహానగరంలో ఇటీవలి కాలంలో ఇంత పెద్దయెత్తున కళా ప్రదర్శన ఏర్పాటు కావడం ఇదే ప్రథమం. కళా చరిత్రపై ఉపన్యాసాలు, జానపద కళపై, నూతన కళారీతులపై వర్క్‌షాపులు, చలనచిత్ర ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వాక్‌త్రూస్, ప్యానెల్ డిస్కషన్లు కూడా ఏర్పాటు చేయడం విశేషం. దేశంలోని సమకాలీన ధోరణులు, శైలులు ప్రతిబింబించేలా ఎంపికలు జరిగాయి. చేయితిరిగిన కళాకారులే కాకుండా కెరీర్ మధ్యలో ఉన్నవారు, ప్రోత్సాహం, తోడ్పాటు అవసరమైన యువకళాకారులకు చోటు కల్పించడం ఈ ప్రదర్శన ప్రత్యేకతగా చెప్పాలి.ఈ సమ్మేళనంలో దేశం



నలుమూలల పురుడుపోసుకున్న వివిధ రకాల శైలులను ఒకచోటికి చేర్చి, వాటి మధ్య అనుసంధానం చేయడమే ప్రదర్శన పరమోద్దేశమని క్యూరేటర్లలో ఒకరైన డాక్టర్ లక్ష్మణ్ ఏలె చెప్పారు. ప్రదర్శనలో కళాకారుల నుంచి ఆహ్వానించిన పెయింటింగ్‌లు, శిల్పాలు, ఇన్‌స్టాలేషన్లు, న్యూమీడియా ఆర్ట్ తదితర కళాకృతులను ప్రదర్శిస్తారు. ఇక థీమ్ విషయానికి వస్తే పౌరాణిక, ఆధ్యాత్మిక, ప్రకృతి, భావనాత్మక చిత్రణలు ఇలా అన్నిరకాల ధోరణులకు స్థానం కల్పించారు. తొలినాళ్ల ఆధునిక కళ నుంచి నేటి వరకు పొడసూపిన విభిన్న ధోరణులను సమతూకం చేసేందుకు ప్రయత్నించినట్లు మరో క్యూరేటర్ నగేశ్ గౌడ్ వెల్లడించారు.బాంబే ప్రోగ్రెసివ్ గ్రూప్, కోల్‌కతా గ్రూప్, మద్రాస్ స్కూల్, బరోడా నెరేటివ్ ఫిగరేటివ్ వంటి విభిన్న కళోద్యమ సంస్థలు, బృందాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించారు. మూర్త, అమూర్త వ్యక్తీకరణతో గీసిన చిత్రాలు నాటి, నేటి కళాధోరణులను కండ్లకు కట్టేలా ప్రదర్శనలు ఉంటాయి. మట్టి, చెక్క, ఉక్కు, కాంస్యం తదితర విభిన్న మాధ్యమాలతో రూపొందించిన విభిన్న శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పొచ్చు.ఇక సాంస్కృతిక ప్రదర్శనల విషయానికి వస్తే.. ఆర్ట్ క్యాంపు మొదలయ్యే ఫిబ్రవరి 12 నుంచి ముగింపు రోజు మార్చి 7 వరకు వివిధ రకాల ప్రదర్శనలు జరుగుతాయి. ఆర్ట్ క్యాంపులో శోభా బ్రూటా, ప్రభాకర్ కోల్టె, వి.రమేశ్ తదితర 12 మంది సీనియర్ కళాకారులు పాల్గొంటారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఫిబ్రవరి 18న జయవంత్ నాయుడు హవాయి గిటార్ కచేరీ, 23న సంజయ్ అప్టపుత్రే సితార్ కచేరీ ఉంటాయి. అదే విధంగా మార్చి 3న రాజ్ ఆర్ దర్శకత్వం వహించిన '8 ఏఎం మెట్రో' చిత్ర ప్రదర్శన జరుగుతుంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# ఇక వీరమల్లు వంతు..

'హరిహర వీరమల్లు' సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం పవన్‌కల్యాణ్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారి కోసం నిర్మాణ సంస్థ ఓ గుడ్‌న్యూస్‌ను పంచుకుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన వీఎఫ్‌ఎక్స్ వర్క్ జరుగుతున్నదని, త్వరలో స్పెషల్ ప్రోమోను విడుదల చేస్తామని ప్రకటించింది. 'ప్రస్తుతం ఇరాన్, కెనడా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లో గ్రాఫిక్స్ వర్క్స్ జరుపుతున్నాం. అందరి అంచనాలకు మించి ఈ సినిమా ఉంటుంది. నిర్మాణ విలువలు మరో స్థాయిలో ఉంటాయి' అని చిత్ర బృందం ప్రకటనలో పేర్కొంది. క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏ.ఎం.రత్నం సమర్పణలో దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. పదిహేడవ శతాబ్దానికి చెందిన మొఘలాయిలు, కుతుబ్‌షాహీల శకం నేపథ్యంలో జరిగే కథ ఇది. ఇందులో అన్యాయాలపై పోరాటం చేసే బందిపోటు వీరమల్లు పాత్రలో కనిపించనున్నారు పవన్‌కల్యాణ్. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతాన్నందిస్తున్నారు. ఇటీవల పవన్‌కల్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' నుంచి వచ్చిన కొత్త పోస్టర్ అభిమానులను ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో 'హరిహరవీరమల్లు' తాజా అప్‌డేట్‌తో అభిమానులు మరింత హ్యాపీగా ఫీలవుతున్నారు.







# మౌని రాయ్ స్టైలిష్ లుక్స్

# పెండ్లి ముహూర్తం ఖరారు

అగ్ర కథానాయిక రకుల్‌ప్రీత్‌సింగ్ పెళ్లిపీటలెక్కబోతున్నది. బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో ఈ భామ నాలుగేళ్లుగా ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వీరిద్దరి వివాహం ఈ నెల 21న గోవాలో జరగనుంది. ఈ వేడుకకు కుటుంబ సభ్యులతో పాటు పలువురు బాలీవుడ్ ప్రముఖులు హాజరుకాబోతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వీరి పెళ్లికి సంబంధించిన ఆహ్వాన పత్రిక సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దాదాపు మూడు రోజుల పాటు వైభవంగా ఈ పెళ్లి వేడుకను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. బాలీవుడ్ పరిశ్రమకు చెందిన డిజైనర్లు సబ్యసాచి, తరుణ్ తహిల్యానీ, మనీష్ మల్హోత్రా పెళ్లి దుస్తులను డిజైన్ చేశారని తెలిసింది. 'మహిళ ఎప్పటికైనా తన పుట్టినిల్లు నుంచి మరొక ఇంటికి వెళ్లాల్సిందే. ఈ మార్పును అంగీకరించి స్వాగతించాలి. మనం ఎంత పాజిటివ్‌గా ఆలోచిస్తే అంత మంచి జరుగుతుంది' అంటూ రకుల్‌ప్రీత్‌సింగ్ తన పెళ్లి గురించి చెప్పింది. ప్రస్తుతం ఆమె తెలుగులో పాటు దక్షిణాది భాషల్లో మంచి అవకాశాలతో దూసుకుపోతున్నది.



# డైనమిక్ తాన్యశర్మగా.. రుహానీ శర్మ

వరుణ్‌తేజ్ హీరోగా రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. ప్రమోషన్‌లో భాగంగా విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని అందుకున్నాయి. ఇందులో వరుణ్ ఐఏఎఫ్ అధికారిగా నటిస్తుండగా, రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లర్ కనిపించనున్నది. మంచినటిగా గుర్తింపు తెచ్చుకున్న రుహానీశర్మ కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నట్టు మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాలో ఆమె పేరు తాన్యశర్మ. ఆ పాత్ర లుక్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. ఎయిర్‌ఫోర్స్ పైలెట్ యూనిఫాంలో డైనమిక్‌గా ఆమె ఈ లుక్‌లో కనిపిస్తున్నదని, సినిమాలో పాత్ర కూడా అదే స్థాయిలో ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. దేశంకోసం వైమానిక దళ వీరుల అలుపెరగని పోరాటాన్ని 'ఆపరేషన్ వాలెంటైన్' చూపించబోతున్నామని వారు తెలిపారు. శక్తిప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ కలిసి నిర్మిస్తున్నారు. మార్చి 1న ఈ సినిమా విడుదల కానుంది.



# మురుగదాస్ దర్శకత్వంలో

ప్రస్తుతం బాలీవుడ్‌లో యాక్షన్ సినిమాల హవా నడుస్తున్నది. పఠాన్, జవాన్ చిత్రాలు గత ఏడాది బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో అగ్ర హీరోలు యాక్షన్ బాట పడుతున్నారు. ఈ క్రమంలో బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్‌ఖాన్ ఓ పాన్ ఇండియా యాక్షన్ మూవీ కోసం సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

# విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి







నల్గొండ, అక్షిత ప్రతినిధి :

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించాలనిజాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయని విజయభారతి అన్నారు మంగళవారం ఆమె త్రిపురారం మండలం బాబు సాయి పేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యాలయంలో వసతి పొందుతున్న 188 మందికి సంబంధించిన తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించి మెడికల్ రిజిస్టర్ , రిపోర్టులు , ఫస్ట్ ఎయిడ్ కిట్స్ గురించి ప్రశ్నించారు. . మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని స్వయంగా కిచెన్ లో వంటలను పరిశీలించి వారికి వడ్డించిన విధానాన్ని స్వయంగా పరిశీలించారు. మౌలిక సౌకర్యాలలో భాగంగా బాత్రూంలో స్నానపు గదులు, టాయిలెట్స్, కిచెన్ వసతులు పరిశీలించారు. రాత్రి సమయంలో విద్యార్థినుల రక్షణ ,మెడికల్ చర్యల గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కోరారు. పాములు, చీడ పురుగులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరము నూతనంగా నిర్మించిన కస్తూరిబా పాఠశాలను సైతం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, కె జి బి విస్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ,ఎంఈఓ బాలాజీ నాయక్, పాల్గొన్నారు.

# పంజాబ్‌లో కాంగ్రెస్‌కు ఆప్ మొండిచేయి..!

## లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి

హైదరాబాద్ ,అక్షిత ప్రతినిధి :

ప్రతిపక్ష ఇండియా కూటమిలో ఎవరికివారే యమునా తీరే అన్నట్లుగా మారింది. రాబోయే ఎన్నికల్లో లోక్‌సభ స్వతంత్రంగానే పోటీ చేస్తామని ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. కాంగ్రెస్‌తో పొత్తు ఉండబోదని ఇప్పటికే స్పష్టం చేసింది. తాజాగా ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. సమావేశంలో బరిలో దింపాల్సిన అభ్యర్థులపై సైతం చర్చించగా.. పేర్లను మాత్రం ప్రకటించలేదు. ప్రస్తుతం ఢిల్లీలో కాంగ్రెస్‌తో పొత్తుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు తేలితే నెలాఖరులోగా అభ్యర్థులను ప్రకటిస్తే.. పంజాబ్‌లో సైతం జాబితాను ఖరారు చేసే అవకాశం ఉందని ఆప్ వర్గాలు తెలిపాయి. రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం అనంతరం పంజాబ్ కో ఇన్‌చార్జి సందీప్ పాఠక్ మాట్లాడుతూ.. పంజాబ్‌లో రెండు పార్టీలు వేర్వేరుగా పోటీ చేయాలని నిర్ణయించాయని, ఈ నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికలకు చాలా తక్కువ సమయం మాత్రమే




ఉందని.. త్వరలో అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. పంజాబ్‌లో ఆప్ ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేస్తుందని పంజాబ్‌లో జరిగిన ర్యాలీలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకే కింది స్థాయి నుంచి అందుకు సన్నాహాలు ప్రారంభించాలని కార్యకర్తలకు సూచనలు చేశారు.అయితే, ఆప్–కాంగ్రెస్ పొత్తులో ఉన్నా కలిసి పోటీ చేయడానికి ప్రధానంగా ఇరు పార్టీల నేతలు సంసిద్ధతంగా లేరు. ఇలాంటి పరిస్థితుల్లో హైకమాండ్ సైతం నిర్ణయం తీసుకోకపోవడానికి కారణం ఇదేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ బలం పెరుగుతుందని అంచనా వేస్తున్నది. మరో వైపు ఆమ్ ఆద్మీ సైతం పంజాబ్‌లో భారీ విజయం సాధించింది. ఈ ఎన్నికల్లోనూ అదే పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నది. గతేడాది మే నెలలో జరిగిన జలంధర్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో సుశీల్ కుమార్ రింకూ భారీ ఓట్ల తేడాతో విజయం సాధించారు.

# పిల్లలపై అశ్రద్ధ వహించవద్దు







నల్గొండ, అక్షిత ప్రతినిధి :

శిశు సంరక్షణపై మరింత శ్రద్ధ అవసరమని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయని విజయభారతి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని బాలసదనం, శిశుగృహాన్ని సందర్శించి రికార్డులు, ఫైళ్ల పరిశీలనతో పాటు ,మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వము చిన్నారుల సంరక్షణ లో భాగంగా పిల్లల సంరక్షణ, సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ పథకాలను పేద పిల్లలకు, అనాథ పిల్లలకు అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేలా అధికారులు వారికి వసతి కల్పించి, విద్యను అందించి ఉన్నతమైన వారిగా తీర్చిదిద్దాలన్నారు. పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలలో భాగంగామెనూ ప్రకారం అందిస్తున్న భోజనము, పౌష్టికాహారము, బట్టలు, ఆడపిల్లలకు అవసరమైన న్యాప్ కిన్ లు, టాయిలెట్స్ సౌకర్యాలు మొదలగు వాటిపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు . స్పోర్ట్స్ కిట్స్, బీరువాలు, వాషింగ్ మిషన్, ఇస్త్రీ పెట్టె, లాకర్సు వంటి అన్ని సౌకర్యాలు వినియోగించుకోవాలని తెలిపారు. బాలసదనం నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడకుండా చూసుకోవాలని, సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహించవద్దని అన్నారు. బాలసదనంలో 18 మంది పిల్లలు ఉన్నారని,ఆయా పిల్లలకు సంబంధించిన వివరాల గురించి ప్రశ్నించగా కొంతమంది పిల్లలు అనాథలని, కొంతమంది పిల్లలకు సంరక్షకులు ఉన్న పోషణ నిమిత్తం బాలసదనంలోనే ఉంచారని అధికారులు వివరించారు. బాలసదనంలో ఆరు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు గలవారు నివసిస్తున్నట్లు తెలిపారు. అనంతరము వారి యోగక్షేమాలు చూసుకునేందుకు బంధువులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. గైనిక్ ప్రాబ్లమ్స్ తలెత్తిన పిల్లల వివరాలు వారికి అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల పిల్లలకు మెడికల్ చెక్ అప్ చేయించాలని సూచించారు. బాలసదనంలో సీసీ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ రాజకుమార్,సిడిపిఓ హరిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, ఇన్స్పెక్టర్ అరుణ్ త్యాగితదితరులు పాల్గొన్నారు. అనంతరము శిశు గృహం లో ఉన్న నలుగురు పిల్లలను జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయని విజయభారతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిశు గృహంలో ఉన్న పిల్లలను ఏ పద్ధతిలో దత్తతను ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. కారా పద్ధతి ద్వారానే పిల్లలను ఇతరులకు దత్తత ఇవ్వాలని ఆమె సూచించారు. ఇప్పటివరకు శిశు గృహంలో ఎంతమంది అడ్మిట్ అయ్యారని అధికారులను ప్రశ్నించగా 400 మంది అడ్మిట్ అయి, 215 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగిందని అధికారులు వివరించారు. ప్రస్తుతము నలుగురు పిల్లలు ఉండగా, ఇద్దరు పిల్లల రిజర్వు దత్తత కోసం చేయడం జరిగిందని వివరించారు. ఇంకా 200 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అధికారులు తెలిపారు. దత్తత ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఆలిండియా గైడ్లైన్స్ ప్రకారమే పారదర్శకంగా చేయాలన్నారు. పిల్లల సంరక్షణ కోసం వ్యక్తిగతంగా రూపొందించిన డాక్యుమెంటేషన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిశు గృహ సిబ్బందికి ఆమె అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిటిఓ గణేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, ఇన్స్పెక్టర్ అరుణ్ త్యాగి, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పిపుచ్చారు

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చుపెట్టినా లక్షఎకరాలకు కూడాలి నీరందలేదు**

**కుంగింది కాళేశ్వరం ప్రాజెక్టు కాదు తెలంగాణ ప్రజల నమ్మకం**

**మేడిగడ్డపై సీబీఐ కంటే ఉన్నతమైన విచారణ కోరాం!**

**మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న ప్రాం తాన్ని సందర్శిన ప్రజాప్రతినిధుల బృందం**

**గతేడాది అక్టోబరు21న మేడిగడ్డ లిపిల్లర్లు కుంగాయని ఇంజినీర్లు**

హైదరాబాద్ ,అక్షిత ప్రతినిధి :

మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న ఏడో బ్లాక్‌లోని పియర్స్‌ను మంగళవారం సాయంత్రం ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది.అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజినీర్ సుధాకర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గతేడాది అక్టోబరు 21న మేడిగడ్డ పిల్లర్లు కుంగాయని ఇంజినీర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ లక్ష ఎకరాలకు నీరు అందక పోయినా కేసీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరు ఇచ్చామని గొప్పలు చెప్పారని విమర్శించారు. నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ. సమస్యనుచక్కదిద్దేపని చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏటా విద్యుత్ బిల్లులే రూ.10,500 కోట్లు వస్తున్నాయని తెలిపారు. ప్రాజెక్టు రుణాలు, ఇతర ఖర్చులు కలిపి ఏటా రూ.25వేల కోట్లు అవసరమవుతాయని వివరించారు.

## మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పిపుచ్చారు

కుంగిన మేడిగడ్డను ఎవరూ చూడకుండా కేసీఆర్ కప్పిపుచ్చారు. ఈసీ అనుమతి పొంది రాహుల్ గాంధీ,నేనుమేడిగడ్డను పరిశీలించాం జరిగినఅవకతవకలపై నీటిపారుదల శాఖమంత్రి విచారణకు ఆదేశించారు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణలో భారీగా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ కమిటీ చెప్పింది. రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేపట్టి భారీగా అవినీతికి పాల్పడ్డారు. తన బండారం బయటపడుతుందని కేసీఆర్ గ్రహించారు. అవినీతి బయటపడకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకే నల్లగొండలో సభ పెట్టారు. చావు నోట్లో తల పెట్టానని కేసీఆర్ పదే పదే అంటున్నారు. అలా అని భావించే ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. ప్రజలు రెండుసార్లు అవకాశం ఇస్తే ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు.కాళేశ్వరంపై ప్రజల అనుమానాలు నివృత్తిచేయాలని ప్రభుత్వం భావించింది. శాసనసభ, ప్రజా కోర్టులో చర్చిద్దామని ఆహ్వానించాం. కాలు విరిగిందని శాసనసభకు రాలేని కేసీఆర్ నల్లగొండ సభకుఎలా వెళ్లారు. కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం బలైపోయింది. అడిగితే సలహాలు ఇస్తానన్న కేసీఆర్ కేఆర్ఎంబీపై చర్చ పెడితే అసెంబ్లీకి ఎందుకు రాలేదు. సభలో చేసిన తీర్మానం చక్కగా లేదని విమర్శిస్తున్నారు. అలాంటి తీర్మానానికి హరీశ్‌రావు ఎందుకు మద్దతిచ్చారు. ఆయన మాటలకు విలువ లేదా? కేసీఆర్ బెదిరించి బతకాలని చూస్తున్నారు. సీఎం కుర్చీపోగానే నీళ్లు,ఫ్లోరైడ్ బాధితులు గుర్తొచ్చారా? కాలు విరిగిందని సానుభూతితో ఓట్లు పొందాలని చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు వచ్చేందుకు కేసీఆర్ ఎందుకు భయపడుతున్నారు.కృష్ణా ప్రాజెక్టుల ను కేంద్రానికి అప్పగించింది కేసీఆరే. ప్రాజెక్టులను కేంద్రం నిర్వహించేందుకు గతప్రభుత్వం నిధులుకూడాఇచ్చింది సాగునీటి శాఖపై అసెంబ్లీలో శ్వేతపత్రం పెడతాం.కేసీఆర్ వచ్చి మాట్లాడాలి. ప్రజల కోసం బయటికి వెళ్లే అలవాటు కేసీఆర్‌కు ఏనాడూ లేదు. ఎంపీ ఎన్నికల్లో కొన్ని ఓట్లు తెచ్చుకునేందుకు కొత్త ఎత్తుగడ ఎత్తుకున్నారు.

## కుంగింది కాళేశ్వరం ప్రాజెక్టు కాదు తెలంగాణ ప్రజల నమ్మకం

రూ.వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కుంగితే చిన్న విషయంగా మాట్లాడుతున్నారు. ఏముంది చిన్న పిల్లర్లు కుంగాయని తేలికగా మాట్లాడుతున్నారు. కుంగింది కాళేశ్వరం ప్రాజెక్టు కాదు. తెలంగాణ ప్రజల నమ్మకం. మేడిగడ్డపై సీబీఐ కంటే ఉన్నతమైన విచారణ కోరాం. న్యాయస్థానాలపై భాజపా నేతలకు నమ్మకం లేదా? సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మేం భావించాం. సీబీఐ విచారణ జరిపించి కేసీఆర్‌ను రక్షించాలని చూస్తున్నారు. ప్రాజెక్టు సందర్శనకు భాజపా ఎమ్మెల్యేలు ఎందుకు రాలేదు. వరంగల్‌కు వచ్చిన కిషన్‌రెడ్డి ఇక్కడికి ఎందుకు రాలేదు. సాంకేతిక నిపుణులతో చర్చించాకే మేడిగడ్డ పునర్నిర్మాణంపై మా నిర్ణయం చెప్తాం. అక్రమాలకు బాధ్యులపైవిచారణ కొనసాగుతోంది. అవసరమైతే రెవెన్యూ యాక్టుతో సొమ్ము రికవరీ చేస్తాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నేతలు ప్రాజెక్టును పరిశీలించిన వారిలో ఉన్నారు.



# కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారుకు ప్రమాదం



నల్లగొండ ,అక్షిత ప్రతినిధి :

సికింద్రాబాద్ పరిధిలోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదానికి గురైంది. ఎమ్మెల్యే నందిత ప్రయాణిస్తున్న కారును నార్కట్‌పల్లి వద్ద ఓ టిప్పర్ ఢీకొట్టింది. దీంతో ఎమ్మెల్యే వెళ్తున్న కారు ముందు టైర్ ఊడిపోయింది. ఎమ్మెల్యే లాస్య తలకు స్వల్ప గాయమైంది. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె సోదరి కూడా కారులోనే ఉన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ సభ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో ప్రతి ఇంచు మీద కేసీఆర్‌కు అవగాహన ఉంది : నిరంజన్ రెడ్డి

హైదరాబాద్ ,అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణలో ప్రతి ఇంచు మీద సమగ్రమైన అవగాహన ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిఅన్నారు. మంగళవారం చలో నల్లగొండ( బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. నీటిని ఎక్కడి నుంచి ఎక్కడికి మళ్లించాలో ప్రాజెక్ట్ ఎక్కడ నిర్మించాలో



కేసీఆర్‌కు బాగా తెలుసన్నారు. కృష్ణానదీ జలాల్లో న్యాయమైన వాటా కోసం గొంతెత్తి నినదించిన ఏకైక తెలంగాణ నాయకుడు కేసీఆరేనని స్పష్టం చేశారు. కాగా, నల్లగొండ పట్టణ శివారులో నార్కట్‌పల్లి–అద్దంకి హైవేకు అనుకుని మర్రిగూడ బైపాస్‌లో విశాలమైన స్థలంలో బీఆర్ఎస్ సభ నిర్వహిస్తున్నది. నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో 300 మంది కూర్చునేలా విశాలమైన వేదికను నిర్మించారు. వేదికకు ఎదురుగా వీఐపీ, మీడియా గ్యాలరీలను నిర్మించారు. వాటి వెనుక ప్రజలు కూర్చునేలా ప్రత్యేకంగా పలు గ్యాలరీలను ఏర్పాటుచేశారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సన్మానించిన జిల్లా కలెక్టర్



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం, 14 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8


# పిల్లిని కాదు.. పులిలాగా పోరాడే వ్యక్తిని: కేసీఆర్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నల్లగొండ బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అద్దంకి-మర్రిగూడ బైపాస్ వద్ద కృష్ణా జలాల పరిరక్షణకు మంగళవారం నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కాలు విరిగినా కట్టే పట్టుకొని నల్లగొండకు వచ్చానని అన్నారు. ఇది రాజకీయ సభ కాదని.. ఉద్యమ సభ, పోరాట సభగా పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు. 24 ఏళ్లుగా పక్షిలాగా తిరుగుతూ రాష్ట్రం మొత్తం చెప్పానని గుర్తుచేశారు. నీళ్లు లేకపోతే తెలంగాణ ప్రజలకు బతుకు లేదని చెప్పారు. ఫ్లోరైడ్ వల్ల నల్లగొండ ప్రజల నడుములు వంగిపోయాయని.. ఫ్లోరైడ్ బాధితులను ఢిల్లీకి తీసుకెళ్లి నాటి ప్రధానికి



చూపించామని తెలిపారు. స్వరాష్ట్రం ఏర్పాడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్య తీరిందని చెప్పారు. ఇప్పుడు నల్లగొండ ఫ్లోరైడ్ రహిత జిల్లాగా అవతరించిందని అన్నారు. కొందరు ఓట్లు వచ్చినప్పుడే ప్రజల వద్దకు వస్తారని తెలిపారు....మిగతా 2లో



## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా - .జగదీశ్వర్ గౌడ్

వార్త 8లో



## జనగామలో మార్కండేయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు....

వార్త 8లో

## సైనిక సంక్షేమ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సైనిక సంక్షేమ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సైనిక సంక్షేమ భవన నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భవనంలో విద్యుత్, టైల్స్ కలరింగ్ పనులు చేయాల్సి ఉందని పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. మూడో అంతస్తు నిర్మాణానికి లిఫ్ట్ కొరకు టెండర్ ప్రక్రియ చేపట్టి మూడు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నిర్మాణాన్ని మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# రేషన్ కార్డే గేటురాయి!

- గృహజ్యోతి గ్రహపాటు
- ఒక్క కార్డు.. ఒక్క మీటర్ ఒక్క ఫ్యామిలీకే వర్తింపు
- కుటుంబంతో విడిపోతే అంతే!
- ఉచిత విద్యుత్ హామీకి కండీషన్లు
- కార్డులేని వారి పరిస్థితి అంతేనా?





వార్త 3లో



## ముమ్మరంగా టీజీవో సభ్యత్వ నమోదు

వార్త 8లో

# భారీగా తరలిన గులాబీ శ్రేణులు











**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్ పి క్యాంపు మైదానం నుంచి మొదలైన బైక్ ర్యాలీ చలో నల్లగొండ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి 65 లారీలు, 70 డీసీఎంలు, 100 కార్లు, 20 ట్రాక్టర్లు, 700 బైక్లతో పద వేల మందికి పైగా బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. కృష్ణానది జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఈరోజు తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి భారీ బైక్ ర్యాలీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానం నుంచి మొదలైన బైక్ ర్యాలీను జెండా ఊపి మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్త పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు తిప్పన విజయసింహా రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నాభీమోజు నాగార్జున చారీ, యువనేత నల్లమోతు సిద్దార్థ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, రైతు సంఘం జిల్లా మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, పట్టిపాటి నవాబ్, కందగట్ల అశోక్, కుప్పాల సుబ్బారావ్, సాదినేని శ్రీనివాస్, ఘంట శ్రవణ్ రెడ్డి, సందేశీ అంజన్ రాజు, తిరుమలగిరి వజ్రం, పిన్నబోయిన పాల్గొన్నారు.

# ఈ నెల 16న దేశ వ్యాప్త గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలి ..మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16 న చేపట్టే దేశ వ్యాప్తంగా గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల కార్మిక, రైతుసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలుచేసి సంక్షేమానికి తూట్లు పొడిచారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రజల సంపదను ధారాదత్తం చేసారని ఆరోపించారు. ప్రధానంగా రైతు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. హక్కుల సాధన, చట్టాల పరిరక్షణ కోసం రైతులు కార్మికులు పోరాటాలు చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ దేశ రాజధానిలో రైతులు ఆందోళన చేసేందుకు సిద్ధమైతే రైతులు ఢిల్లీకి రాకుండా



సరిహద్దుల్లో అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఎక్కడికక్కడే రైతులను నిర్బంధించి అడ్డుకుంటున్నారని ఇది ప్రజాసామానికి గొడ్డలిపెట్టన్నారు. కార్మికుల హక్కులను కాల రాసేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త చట్టాలు తీసుకొస్తుందని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతన అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తించేలా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలన్నారు. ఢిల్లీ ఉద్యమంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. ఉద్యమంలో చనిపోయిన రైతుల కుటుంబాలను పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని కార్మిక, రైతు సంఘాలు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సీపీయం నాయకులు రవినాయక్, తిరుపతి రామూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, పిల్లుట్ల సైదులు, వినోద్ నాయక్, పాపానాయక్, ఐద్వ నాయకులు వరలక్ష్మి, పాదురి గోవర్ధన, ఊర్మిళ, ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, కరీమున్నిసా, కోడిరెక్క మల్లయ్య పాల్గొన్నారు.

# ఎస్సై సందీప్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు




**అక్షిత న్యూస్ రాయపర్తి**

రాయపర్తి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వడ్డే సందీప్ కుమార్ ను ఈరోజు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్ రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్మాజీ సర్పంచ్ లు సజ్జన్ గుడెల్లి శ్రీను పార్టీ ముఖ్య నాయకులు చందు రామ్ సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లిని కాదు.. పులిలాగా పోరాడే వ్యక్తిని: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కానీ, తాము అలా కాదని నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తులమని చెప్పారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల జీవన్మరణ సమస్య కృష్ణా జలాలు అని



వెల్లడించారు. పోరాటం చేసి.. రాష్ట్రం తెచ్చి.. పదేళ్లు పాలించామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరికీ తక్కువ చేయలేదని గుర్తుచేశారు. నా ప్రాంత్రం, నా గడ్డ అనే ఆరాటం ఉంటే ఎక్కడివరకైనా పోరాటం చేయవచ్చని అన్నారు.పక్కనే కృష్ణమ్మ ఉన్నా.. ఫలితం లేకపాయే అనే పాట స్వయంగా తానే రాశానని తెలిపారు. బస్వాపూర్ ప్రాజెక్టు పూర్తయ్యింది.. డిండి ప్రాజెక్టు పూర్తి కావొచ్చిందని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఏడాది పాటు తాత్కాలిక ప్రాతిపదికన కృష్ణా జలాలు కేటాయించారని వెల్లడించారు. నాకు చేతనైనా కాకపోయినా.. కట్టే కాలేవరకు తెలంగాణ కోసం పోరాడుతానని ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా తెలంగాణకు అన్యాయం జరుగనివ్వను అని అన్నారు. పులిలాగా పోరాడుతాను తప్పా.. పిల్లిలాగా ఇంట్లో ఉండబోను అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు తెలిసో.. తెలియకో పాలిచ్చే బర్రెను కాదని.. దున్నపోతును ఎన్నుకున్నరని సెటైర్ వేశారు.

# తపస్వి ఫౌండేషన్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో సరోజినీ నాయుడు జయంతోత్సవం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

మంగళ వారం రోజు సరోజినీ నాయుడు జయంతోత్సవాన్ని పురస్కరించుకొని చందానగర్ లో గల తపస్వీ ఫౌండేషన్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతోత్సవం ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, బిస్కట్లు, పండ్లు పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ సరోజిని నాయుడు కవయిత్రి, ఉద్యమకారిణి, వక్త, నిర్వాహకురాలు, స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న దార్శిక నేతల్లో ఆమె కూడా ఒకరు. అని అన్నారు. సరోజినీ టనాయుడు 13-02-1879 లో హైదరాబాదు నగరంలో అఘోరీనాథ్ చటోపాధ్యాయ, శ్రీమతి వరదా సుందరి దంపతులకు జన్మించారు. వీరి కుటుంబం విద్యావంతుల కుటుంబం. వీరి తండ్రి నిజాం కాలేజీ ఫౌండర్ మరియు మొదటి ప్రిన్సిపాల్. సరోజినీ నాయుడు చిన్నతనం నుండే చురుకైన, తెలివైన విద్యార్థిని. చిన్న వయసునుండి కవితలు వ్రాయడం, రచనలు చేయడం అలవాటు చేసుకున్నారు. 12వ యేటనే మద్రాసులో మెట్రిక్యులేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆవిడ ప్రతిభను గుర్తించిన నిజాం నవాబు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు స్కాలర్షిప్ ను మంజూరు చేయడం జరిగింది. ఆమె లండన్ వెళ్ళి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో తన డిగ్రీని పూర్తి చేసుకుని, భారత దేశంలో స్వతంత్రానికై జరుగుతున్న పోరాటం పట్ల ఆకర్షితురాలై గోపాలకృష్ణ గోఖలేగారి సూచనలతో కాంగ్రెస్ పార్టీలో చేరి చురుకైన పాత్రను పోషిస్తూ మహాత్మా గాంధీ , జవహర్ లాల్ నెహ్రూ వంటి స్వాతంత్రోద్యమ నాయకులతో కలిసి ఉద్యమంలో పాల్గొని అనేకమార్లు జైలు జీవితం గడిపారు. ఆవిడ భారతదేశమంతటా పర్యటిస్తూ స్వాతంత్రోద్యమంతో పాటు మహిళా హక్కులను, స్త్రీ విద్యను ప్రోత్సాహిస్తూ, మహిళా చైతన్యానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచి మంచి వక్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించడానికి ప్రేరణాత్మకమైన ఉపన్యాసాలు ఇచ్చేవారు. 1925లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి భారతదేశానికి సంబంధించిన తొలి మహిళా అధ్యక్షురాలిగా



ఎన్నుకోబడ్డారు. ఆనాడు సంభవించిన ప్లేగు వ్యాధికి గురైన వ్యాధి గ్రస్తులకు మరియు వరద బాధితులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో చురకైన పాత్రను పోషించారు. స్వాతంత్ర్యము అనంతరం భారత ప్రభుత్వంచే ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి దేశంలోని తొలి మహిళా గవర్నరుగా నియమింపబడ్డారు. ఆవిడ జీవితాంతం సంపూర్ణ మహిళా సాధికారతకై కృషి చేశారు. మానవ జీవితానికి కులమతాలకన్నా మానవత్వమే ముఖ్యమని విశ్వసించేవారు. ఆవిడ జ్ఞాపకార్థం ఆవిడను గౌరవిస్తూ హైదరాబాదు నగరంలో ఒక వైద్యశాలకు 'సరోజినీ దేవీ కంటి ఆసుపత్రి' అని నామకరణం చేయడమే కాకుండా సికింద్రాబాదులోని ఒక మార్గానికి 'సరోజినీ దేవి రోడ్డు'గా పేరు పెట్టడం జరిగింది. వారు డాక్టర్ ముత్యాల నాయుడుని కులాంతర వివాహము చేసికొని ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. వారి కుమార్తె అయిన పద్మజా నాయుడు కూడా పశ్చిమ బెంగాలుకు గవర్నరుగా పని చేయడం జరిగింది. అని అన్నారు. లిభారతకోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన ఆమె పుట్టిన రోజును 'జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలిపారు.నేటి మహిళా నాయకురాళ్ళు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర్ణ అక్షరాస్యతకు, ఇంటా, బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర్ణ మహిళా సాధికారతకు కృషి చేయడమే ఆమెకు మవమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమా చంద్రశేఖర్, జిల్ మల్లేష్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, చప్పిడి కృష్ణ యాదవ్, ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీమతి శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**అక్షిత న్యూస్ రాయపర్తి**

రాయపర్తి పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన వద్దే సందీప్ కుమార్ ఈరోజు రాయపర్తి పోలీస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి న%శీ%గునూరి అశోక్ కుమార్ మాందాటి సుదర్శన్ రెడ్డి రాజీ రెడ్డీ పాక్స్ డైరెక్టర్ కుంట రమేష్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ ఆఫ్రోజ్ ఖాన్ ఎస్టి సేల్ గుగులోత్ శ్రీను నూనవత్ కిషన్ యాకుబ్ గౌస్ ఖాన్ గోపాల్ బిక్షం నాయక్ నవీన్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## చలో నల్లగొండ భారీ బహిరంగ సభకు బయలుదేరిన ఉరుమడ్ల బిఆర్ఎస్ నాయకులు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని మంగళవారం నల్లగొండలో నిర్వహించిన కెసిఆర్ భారీ బహిరంగ సభకు ఉరుమడ్ల గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన పార్టీ శ్రేణులు రైతులు కార్యకర్తలు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఉద్యమ సీనియర్ నేత జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ కృష్ణా నదిపై ప్రాజెక్టుల పెత్తనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం చేతుల్లో పెట్టిందని,తెలంగాణను మళ్లీ ఎడారిగా మారొద్దంటే మన నీళ్లు, హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.నల్లగొండ కెసిఆర్ సభకి పోటెత్తుదాం.. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొడదాం అంటూ జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించిన బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రూపాని యాదయ్య, రూపని లక్ష్మయ్య, మర్రి భద్రయ్య, బోయ స్వామి, రూపని నరసింహ, ఈదుల ప్రవీణ్, నరసింహ, యాదయ్య ,ఆర్ యాదయ్య, శ్రీను, రాంబాబు, రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ బహిరంగ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

**అక్షిత న్యూస్ రాయపర్తి**

కృష్ణా నదిపై శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ, ప్రాజెక్టులను అప్పగించడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి, తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు బీఆర్ఎస్ అదినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి పిలుపు మేరకు రాయపర్తి



మండలం నుండి వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా తారలు వెళ్లారు.

# రేషన్ కార్డే గీటురాయి!

- గృహజ్యోతి గ్రహపాటు
- ఒక్క కార్డు.. ఒక్క మీటర్ ఒక్క ఫ్యామిలీకే వర్తింపు
- కుటుంబంతో విడిపోతే అంతే!
- ఉచిత విద్యుత్ హామీకి కండీషన్లు
- కార్డులేని వారి పరిస్థితి అంతేనా?

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈనెలలోనే పథకం అమలు చేసే అవకాశాలు కనిపి స్తున్నాయి. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఉచిత విద్యుత్ హామీ అమలు చేస్తారని తెలుస్తోంది.ఈ క్రమంలో ప్రభుత్వం మార్గదర్శ కాలు విడుదల చేసింది. అయితే ఇందులో ఉచిత విద్యుత్ పొందేందుకు కొన్ని షరతులు పెట్టింది. తెల్ల రేషన్ కార్డును తప్పనిసరి చేసింది. ప్రతినెలా 200 యూనిట్ల కన్నా తక్కువ విద్యుత్ వాడే వారికి ఈ ప్రయోజనం లభిస్తుంది. ఒకటి కంటే ఎక్కువ మీటర్లు ఉన్నవారికి ఇది వర్తించదు.అద్దె ఇళ్లలో ఉంటున్నవారు కూడా ఉచిత విద్యుత్ పథకానికి అర్హులే. హైదరాబాద్ వంటి నగరాల్లో అద్దె చెల్లించి నివసించేవారు, ప్రస్తుతం ఉం టున్న మీటరు నంబర్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జతచేయాల్సి ఉంటుంది. ఏ ప్రాంతంలో కూడా ఇక దరఖాస్తు చేసి ఉండకూడదు. సొంత గ్రామంలో ఇల్లు ఉండి హైదరాబాద్ లో అద్దెకు ఉంటున్న వారు ఏదో ఒక్కచోట మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. రెండుచోట్ల లబ్ధి పొందడం కుదరదు. ఒక్క రేషన్ కార్డుతో ఒక్క కుటుంబానికి మాత్రమే లబ్ధి చేకూరుతుంది. రేషన్ కార్డులో పేరు ఉండి.. పెళ్లి తర్వాత వేరుపడిన వారికి గృహజ్యోతి వర్తించదు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఒక రేషన్ కార్డు, ఒక మీటర్, ఒక కుటుంబం మాత్రమే అనుసంధానం చేస్తారు. మీటర్ రీడింగ్ తీసే సిబ్బందితోనే లబ్ధిదారులను గుర్తిస్తారు. ఇప్పటికే ఈ ప్రక్రియ చాలాచోట్ల ప్రారంభమైంది.మీటర్ రీడర్ కు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ లింక్ చేసి రీడింగ్ తీస్తారు. ఎవరైతే 200 లోపు యూనిట్ల విద్యుత్ వాడుతున్నారో వారికి జీరో బిల్లు తీసి ఇస్తారు. ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మార్చి నుంచి గృహజ్యోతి పథకం అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది అమలులోకి వస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊరట లభిస్తుంది.



# లింక్ వర్కర్స్ సంస్థ ఆధ్వర్యంలో..అడ్వకేసి మీటింగ్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**




ఈ రోజు గరిడేపల్లి గ్రామపంచాయతీలో వై.ఆర్.జి కేర్ సంస్థ డిఆర్పి జూమ్ సూపర్వైజర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని.వై ఆర్ జి ముఖ్య ఉద్దేశం ప్రజలలో టీబీ. ఎస్ టి ఐ..హెచ్ ఐ వి. అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ రెండు వారాలపాటు దగ్గు తెమడ రాత్రిపూట జ్వరం. బరువు తగ్గుట. ఆకలి మందగించుట. ఇవి ఉన్నట్లయితే తప్పకుండా టి బి.పరీక్ష చేయించుకోవాలని హెచ్ఐవి సోకుట ఆ సురక్షిత లైంగిక సంబంధాలు . సూదులు చిరంజీ లు, రక్త మార్పిడి, ఒక వ్యక్తి నుండి మరొకరికిలైంగికంగా వ్యాపిస్తుందని. తల్లికి హెచ్ఐవి సోకిన డాక్టర్ సలహాతో బిడ్డకు రాకుండా ఉండవచ్చు అన్నారు. కండోమ ను ఉపయోగించడం వల్ల హెచ్ ఐ వి తప్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్. ఎల్లబ్ల్యూజే కల్పన. ఆశ వర్కర్లు. అంగన్వాడి టీచర్లు. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి డివిజన్ ఏసీపీగా కాపుగంటి శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కూకట్ పల్లి డివిజన్ ఏసీపీగా కాపుగంటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్తా శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఐటీ సెల్, పిసిఎస్ అండ్ ఎస్ విభాగం ఏసీపీగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు కూకట్ పల్లి డివిజన్ ఏసిపిగా బాధ్యతలు అప్పగించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కాపు గంటి శ్రీనివాసరావు పనిచేశారు. కాగా స్థానికంగా కూకట్ పల్లి డివిజన్ ఏసిపిగా పనిచేస్తున్న పి. శివ భాస్కర్ ను డిజిపి ఆఫీస్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన జనగామ కాంగ్రెస్ శ్రేణులు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




మంగళవారం రోజున జనగామ జిల్లా పెంబర్తి ఎంట్రన్స్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి తో జనగామ కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని రఘునాథపల్లి మండలం కేంద్రంలో కోమల్ల టోల్ ప్లాజా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , మంత్రుల బృందం ఎమ్మెల్యేలు చేపట్టిన మేడిగడ్డ సందర్శన కార్యక్రమంలో భాగంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జి శ్రీమతి సింగపురం ఇందిర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఘన స్వాగతం పలికారు...

# తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకే చలో నల్లగొండ



**చేర్యాల,ఫిబ్రవరి 13 అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాగునీటి ఆకులను కాపాడుకునేందుకే చలో నల్లగొండ భారీ బహిరంగ సభ ఏర్పాటు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం చేర్యాల మండల మరియు పట్టణ నుండి చలో నల్గొండ బహిరంగ సభకు తరలిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు. నల్లగొండ సభకు తరలి వారిలో చేర్యాల మండల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఏ మల్లేశం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గూడూరి బాలరాజు, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,ఆయా గ్రామాల ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ నాయకులు, మరియు మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాన్ని శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోల్ చంటి,పచ్చిమడ్ల సతీష్, పట్టణ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముత్యాల బాల నరసయ్య, మరియు పట్టణ నాయకులు ఏ శ్రీధర్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, పచ్చి మడ్ల సిద్ధిరాములు, శివ గారి అంజయ్య, పచ్చి మడ్ల మానస, తాడెం రజిత కృష్ణమూర్తి, తదితర నాయకులు ఉన్నారు.

# మాజీ మంత్రి ని కలిసిన బిఆర్ఎస్ యువనేత...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక పరిది డి.పోచంపల్లి చెందిన బి ఆర్ఎస్ యువ నేత. అన బోయిన శ్రీకాంత్ యాదవ్. మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత శంబిపూర్ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు వెళ్లిన సభ ప్రాంగణంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.కేటీఆర్ ను కలిశారు..

# మరిపెడ మండల బీజేపీ ఉపాధ్యక్షులుగా సొంటి రజినీకాంత్ నియామకం

## నియామక పత్రం అందచేసిన అధ్యక్షులు బింగి రమేష్

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మండలంలో మంగళవారం బీజేపీ పార్టీ అధ్యక్ష కార్యదర్శుల నియామకాల్లో భాగంగా బీజేపీ మరిపెడ మండల ఉపాధ్యక్షుడు రజినికాంత్ ను నియమిస్తూ మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు యలమంచలి వెంకటేశ్వర్ రావు ఆదేశాలతో,మరిపెడ మండల బిజెపి అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ నియామక పత్రంను రజినికాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన మండల ఉపాధ్యక్షులు సొంటి రజినీకాంత్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చి, పార్టీని మండలంలో గ్రామాల వారీగా అభివృద్ధి చేస్తానని, అలాగే గ్రామాల్లో గ్రామ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తానని,ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అలాగే నా ఈ నియామకానికి సహకరించిన పెద్దలందరికీ రుణపడి ఉంటానని, అలాగే నా పై నాయకుల ఆదేశాల మేరకు నడుచుకుంటూ వారి సలహాలు సూచనలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు..



# నల్గొండ సభకు భారీగా తరలిన వెళ్లిన గులాబీ పార్టీ శ్రేణులు...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యలయం నుండి మంగళవారం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారీ బహిరంగ సభకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే వివేకానంద్ ఆదేశాల మేరకు భారీ కాన్వాయ్ తో నల్గొండ సభకు తరలి వెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్. శంభీపూర్ క్రిష్ణ నాయకులు, దుండిగల్ పురపాలక వైస్ చైర్మన్ ప్రజా ప్రతినిధులు పార్టీశ్రేణులు...



# 4వ రోజు కొనసాగుతున్న నిరసన....

## 400, 401 సర్వే నెంబర్లలో ప్లాట్లు కొన్న వాళ్లకు భూమి అప్పగించకుంటే అల్లాడి ఈశ్వరరావు మోహన్ రావు ఇండ్ల ముందు టెంటు వేసి వంటావార్పు చేపడతాం...

### సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మద్దతు....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణాని కి చెందిన అల్లాడి మోహన్ రావు ఈశ్వర్ రావు పేద ప్రజలకు ప్లాట్లు అమ్మి వారికి జాగా చూపించకుండా మోసం చేసి ఇబ్బందులు పెడుతున్న సదరు వ్యక్తుల పైన చీటింగ్ కేసు నమోదు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన 4వ రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ దీక్షకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ.లిపట్టణానికి చెందిన అల్లాడి మోహన్ రావుకు చెందిన సర్వే నెంబర్ 400, 401 భూమిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్లాట్ ఓనర్లు జెండాలు పాతి భూమిని స్వాధీనపరచుకోవడం జరిగింది. 2001 సంవత్సరంలో ఈసర్వే నెంబర్లలో ప్లాట్లు చేసి హామాలి కార్మికులకు రిక్షా కార్మికులకు దడువాయి కార్మికులకు గుమస్తా కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు అల్లాడి మోహన్ రావు ఈశ్వర్ రావు విక్రయించడం జరిగిందన్నారు. అల్లాడి వారి వంశస్థులకు నిమ్మతి వంశస్థులకు ఇద్దరి మధ్య గేట్టు సమస్య పరిష్కారం చేసుకోకుండా ప్లాట్లు కొనుగోలు చేసిన వారిని స్థలం చూపించకుండా ఇబ్బందులు చేస్తున్నారని వారు అన్నారు. నేటికీ ప్లాటు కొనుగోలుదారులు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న భూమిని అమ్మి డబ్బులు తీసుకున్న అల్లాడి మోహన్ రావు ఈశ్వర్ రావు లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు.ఇప్పటికైనా ప్లాట్ లో కొనుగోలుదారులకు వెంటనే ప్లాట్లు కొలసి హద్దులు వేసి ఎవరి ప్లాటు వాళ్లకు అప్పగించకుంటే దీక్షలను అల్లాడి ఈశ్వరరావు మోహన్ రావు ఇంటిముందు టెంటు వేసి వంటా వార్పు చేపడుతామని వారు హెచ్చరించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు మంగ బీరయ్య, మండల సర్వేయర్ రాణ ప్రతాప్, లిసానిక బిక్షపతి, మంగ సిద్ది రాములు, నోముల శ్రీశైలం, గొరిగే మధు , ఎర్రం వెంకన్న, ఏగుర్ల మీనయ్య, మార్క సంతోష్, మరాఠీ చంద్రయ్య, మంగ శంకర్, గొరిగే రాజు, జెట్ట యాదగిరి, వెంకట రెడ్డి, నందరాజు, కానుగంటి కవిత, నకిర్త మంగ , కర్రె యాదగిరి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ సేఫ్టీ పై కళా ప్రదర్శన



**వరంగల్,అక్షిత బ్యూరో:**

సేఫ్టీ మంత్ లో భాగంగా తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ యాజమాన్యం, నెహ్రూ యువ కేంద్ర ఆర్గనైజేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ లు పాత సెంట్రల్ జైల్ పెట్రోల్ బంక్ ముందు నిర్వహించిన రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ క్యాంపెయిన్ , రోడ్డు భద్రత నియమాల గురించి మై భారత్ వాలంటీర్స్ తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు దాదాపు 400 మంది పాటల రూపంలో డాన్సుల రూపంలో ప్లకార్డులను ప్రదర్శిస్తూ రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలను రూపొందించి విజయవంతం చేసినారన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీధర్ డిస్టిక్ యూత్ ఆఫీసర్ నెహ్రూ యువ కేంద్ర సిహెచ్ అన్వేష్, తాళ్ల పద్మావతి కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్స్ డా,.తాళ్ల వరుణ్ డా,తాళ్ల వైష్ణవి, పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం: బండి రమేష్

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నామని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం ఫతేనగర్ డివిజన్ లో ముఖ్యనాయకులతో కలిసి ఇందిరా గాంధీ నగర్,ప్రభాకర్ రెడ్డి నగర్ కాలనీలలో విస్తృతంగా పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తొందరగా పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ.బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్,టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ సూరజ్ తివారి,కాంటెస్టెడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్,నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ సీటకోరు కృష్ణ,అబ్దుల్ బాకీ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు:



**అక్షిత, చిట్యాల:**

కృష్ణ నీటిపై ప్రాజెక్టుల ఆజామాషిని నిరసిస్తూ మాజీ సీఎం కేసీఆర్ తలపెట్టిన భారీ బహిరంగ సభకు మంగళవారం చిట్యాల మండలంలోని పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. చిట్యాల ఉరుమడ్ల, వనిపాకల, నేరడ, ఏలికట్టే, వేంబాయి, తాళ్లబెల్లంల, చిన్నకాపర్తి, పెద్దకాపర్తి, గుండ్రంపల్లి, వెలిమినేడు గ్రామాల నుండి బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధడి ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు...

# సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### –టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అదేవిధంగా ఆ రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బంజారా జాతిని సన్మార్గంలో నడిపించిన మహా మేధావి బంజారా ప్రజలను నాగరికతకు పరిచయం చేసి సమాజంలో ఒక మంచి జీవితాన్ని వారికి చూపిస్తూ కొత్త జీవితాన్ని ఇచ్చిన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి వాడలో ప్రతి గ్రామంలో ప్రజలు నిర్వహించుకుంటారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తూ అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించాలని కోరారు.

# ఛలో నల్గొండ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

కృష్ణానది ప్రాజెక్టులపై తెలంగాణ హక్కుల కోసం ఛలో నల్గొండ సభకు కె.సి.ఆర్ పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం నుండి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నల్గొండ లో జరిగే భారీ బహిరంగ సభకు కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి,దస్తగిరి,యదయ్య,సుధాకర్,శ్రీశైలం,సత్యంగౌడ్,అశోక్,భగవంతు,సంపత్,మల్లేష్ ,వినోద్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# దానంపల్లి గ్రామాన్ని సందర్శించిన అదనపు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్





**చేర్యాల,ఫిబ్రవరి 13 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చేర్యాల మండలంలోని దానంపల్లి గ్రామాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ సందర్శించారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ గ్రామంలో గల డంపింగ్ షెడ్ ను పరిశీలించి,డంపింగ్ షెడ్ లో తడి చెత్త ద్వారా తయారు చేస్తున్న వర్మీ కంపోస్ట్ ఎరువును మరియు పొడి చెత్తను అమ్మడం ద్వారా గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పెరిగిన మొక్కలను చూసి సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.నర్సరీ లో పెంచుతున్న మొక్కల వివరాలు తెలుసుకొని వేసవికాలం సమీపిస్తున్నందున మొక్కల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు.మిషన్ భగీరధ వాటర్ ట్యాంక్ ను సందర్శించి నీటి నిర్వహణ గురించి అడిగి తెలుసుకొని వేసవి కాలంలో తాగు నీటి కొరత రాకుండా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణ బాగుందని కలెక్టర్ అభినందించారు.అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని కే.వైష్ణవి ని శాలువా అభినందించడం జరిగింది.రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు జిల్లాలో 100% ఉత్తీర్ణత సాధించి 10/10 మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో గల మరుగు దొడ్ల నిర్వాహణ బాగుందని గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రశంసించడం జరిగింది. అలాగే అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు గర్భిణీలకు అందించే పౌష్టికాహారం గురించి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ గ్రామ పంచాయతీ పని తీరుపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం డి. మహబూబ్ అలీ, పంచాయతీ కార్యదర్శి తరిగొప్పుల రాజు లను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి,దేవకీ దేవి, నియోజక వర్గ ప్రత్యేక అధికారి (ఈడిఎస్ సి కార్పొరేషన్)శ్రీరామ్ రెడ్డి,ఈ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్, సిహెచ్ గిరిధర్, మిషన్ భగీరధ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్ యాదవ్, ఏఈ ఆర్ డబ్ల్యూ ఎస్ పి.దివ్య, సిద్దిపేట డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి,ఏపిఓ. ఎంఈఓ నర్సింహారెడ్డి,మండల స్థాయి అధికారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన సిఐటి నాయకులు



**చేర్యాల,ఫిబ్రవరి 13 అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 16 న దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె కు సంబంధించిన నోటీస్ ను మంగళవారం చేర్యాల మున్సిపల్ కమిషనర్ కు సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.అనంతరం సమ్మెకు సంబంధించిన గోడ ప్రతులను మున్సిపల్ కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు,ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట్ మావో,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయకాల శోభ పాల్గొని మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక సంఘాలు కలిసి జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ గా ఏర్పడి ఈనెల 16న దేశవ్యాప్తకు సమ్మెకు పిలుపునిచ్చాయని అందులో భాగంగా చేర్యాల పట్టణం లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు పలు డిమాండ్లతో కూడిన సమ్మెకు నోటీసులను సంబంధిత అధికారులకు అందించడం జరిగిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కావున ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాళ్లబండి నాగరాజు, బండకింది అరుణ్ కుమార్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాళ్లబండి భాస్కర్, రైతు సంఘం పట్టణ నాయకులు ముస్త్యాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్ గా వీరేందర్



**అక్షిత, చిట్యాల**

చిట్యాల మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా పి.వీరేందర్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన ఎం రామ దుర్గారెడ్డి బదిలీపై సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ గా వెళ్లడంతో రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఈయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ మేనేజర్ ఫాతిమా బేగం, పాలకవర్గం, మునిసిపల్ సిబ్బంది ఈయనకు శుభాకాంక్షలు తెలిపారు..

# వెంకటరమణ ఆటోమొబైల్స్ బజాజ్ డివిజన్ బంపర్ డ్రా



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వెంకటరమణ ఆటోమొబైల్స్ త్రీ వీలర్ బజాజ్ డివిజన్ వారు తమ ఖమ్మం షోరూం నందు దసరా దీపావళి పండుగ అమ్మకాలకు సంబంధించి తమ వెంకటరమణ ఆటోమొబైల్స్ బజాజ్ షోరూం నందు సుమారు రెండు లక్షల రూపాయల విలువైన వస్తువులు బంపర్ డ్రా నిర్వహించారు.మొదటి బహుమతి గా బజాజ్ పాసింజర్ సిఎంజి కొన్న ఖమ్మం వాసి మొహమ్మద్ జలీల్ పాషా కి 90 వేలు విలువగల బజాజ్ ప్లాటినా టూ వీలర్ వాహనం గెలుచుకున్నారు.మొదటి బహుమతి పొందిన జలీల్ పాషా కి వెంకటరమణ ఆటోమొబైల్ ఎండి వి. రాజేంద్రప్రసాద్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమములో వెంకటరమనఆటోమొబైల్ బజాజ్ ఎండీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా ఈ బజాజ్ డివిజన్ ప్రతిసంవత్సరం కస్టమర్ల కొరకు సుమారు రెండు లక్షల వరకు బహుమతులు ఇలాంటి లక్కీ డ్రా ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు.అలాగే రెండవ బహుమతి పూనెం భద్రయ్య కారేపల్లి మండలం బర్లగూడెం వాసికి మూడవ బహుమతి మాటూరు వెంకటేశ్వర్లు వాడగూడెం వెంకటాపురం వాసి గెలుచుకున్నారని తెలిపారు.ఖమ్మం డివిజన్ లో 90% మార్కెట్ షేర్ తో మా బజాజ్ 3 వీలర్ ముందు ఉన్నదని బజాజ్ సీఎన్జీ ఆటో ఒక కేజీ కు సుమారు 50 కిలోమీటర్లు మైలేజ్ వస్తుదని తెలిపారు.మెయింటెనెన్స్ చాలా తక్కువని మా వెంకటరమణ ఆటోమొబైల్స్ ని 30 సంవత్సరాలుగా అదరిస్తున్న మా కస్టమర్ దేవుళ్ళకు ధన్యవాదాలు తెలుపుతూ సర్వీస్ లో ఎంతో నాణ్యతతో కస్టమర్స్ కి క్విక్ సర్వీస్ చేస్తూ మంచి పేరు తెచుకున్నామని త్వరలో ఖమ్మం లో మా రెండవ విశాలమైన వర్కుషాప్ ను మా కస్టమర్ ల విన్నపం మేరకు ఓపెన్ చేస్తున్నామని అన్నారు. ముందు ముందు ఇలాగే మా వెంకటరమణ ఆటోమొబైల్స్ ని ఆదరించాలని కోరారు.

# గురుకుల పిజీటి టీచర్ గా ఏంపికైనా తుమ్మా శేఖర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



నిరుపేద కుటుంబంలో పుట్టిన తుమ్మా శేఖర్ తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినా కష్టపడి చదివి తెలంగాణ గురుకుల పాఠశాలలో పిజీటీ (ఫిజికల్ సైన్స్) ఉపాధ్యాయుడిగా ఏంపికై పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన తుమ్మ వెంకటేశ్వర్లు- మంగమ్మ దంపతుల రెండవ కుమారుడు అయిన శేఖర్ తన విద్యాభ్యాసం 1 నుండి 5వ తరగతి వరకు ఎంపిపిస్ మండ్రాజుపల్లి లో 6 నుండి 10 వరకు బోదులబండ హైస్కూల్ లో ఇంటర్ జేవిఆర్ కాలేజీ కూసుమంచి లో బీఎస్సీ డిగ్రీ ఎస్ ఆర్ అండ్ బీజీయన్నార్ ప్రభుత్వ డిగ్రి కాలేజ్ - ఖమ్మం లో బీఈడీ యూనివర్సల్ కాలేజ్- కోదాడలో పీజీ ఈవి రెడ్డి కాలేజిలో పూర్తి చేశారు. తన విద్యాభ్యాసం మొత్తం దాదాపు ప్రభుత్వ విద్యాలయాలలో చదివారు. ప్రస్తుతం ఓ ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకుడిగా చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకి ప్రిపేర్ అయ్యారు.తన ఉద్యోగం పొందటానికి సహకరించిన తల్లిదండ్రులకి అన్న వదినలకి బంధు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం మారినా తీరు మారని అధికారులు

## గత ప్రభుత్వ నిద్రమత్తు వదలని ట్రాన్స్ కో అధికారులు

## మీటర్లు ఇచ్చేది వాళ్లే (టి ఎస్ ఎస్ పి డి సి ఎల్) తీసేస్తామని నోటీసులు ఇచ్చేది వాళ్లే

## గత ప్రభుత్వ అవినీతి అధికారుల ఒత్తిడితో డ్రామాలు చేస్తున్న ట్రాన్స్కో అధికారులు

## ఇబ్బందులకు గురవుతున్న వినియోగదారులు





**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

గడీల ప్రభుత్వం మారినప్పటికీ అవినీతి అధికారుల తీరు మారడం లేదు. విలువైన భూములను బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్లు చేసుకున్న ట్రాన్స్కో అధికారులు పెత్తనం చెలాయిస్తున్నారు.ట్రాన్స్కో అధికారులు నిద్ర మత్తు వదలడం లేదు. వినియోగదారులకు విద్యుత్ మీటర్లు ఇస్తూ గతంలో అవినీతి అధికారుల సూచన మేరకు ఇచ్చిన మీటర్లకు నోటీస్ లు ఇస్తున్నారు. దీని మూలంగా విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఖైత్లాపూర్ సర్వేనెంబర్ 1007 నెంబర్ లో విద్యుత్ మీటర్ కోసం చంద్రశేఖర్ రెడ్డి అనే వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్నారు. నిబంధన ప్రకారం దరఖాస్తుదారుడు అన్ని డాక్యుమెంట్లు సైతం పొందుపరిచాడు. సెల్ఫ్ డిక్లరేషన్ సైతం తీసుకున్న ట్రాన్స్కో అధికారులు మీటర్ మంజూరు చేశారు. వినియోగదారుడి నిర్మించిన రూమ్ వద్ద విద్యుత్ శాఖ సిబ్బంది మీటర్ ను బిగించారు. ఇంతవరకు బాగానే ఉంది. మీటర్ బిగించిన (టి ఎస్ ఎస్ పి డి సి ఎల్) ఎ ఈ, క్రింది స్థాయి సిబ్బందిపై పెత్తనం చేస్తున్న ట్రాన్స్కో ఉన్నత అధికారులు బిగించిన మీటర్ కు నోటీసులు ఇస్తూ వినియోగదారులను ఇబ్బందులు గురిచేస్తున్నారు. ప్రజలు కట్టిన పన్నులతో జీతభత్యాలు తీసుకుంటున్న ట్రాన్స్కో అధికారులు వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తీసుకొని కె పి హెచ్ బీ కాలనీ లో గల ట్రాన్స్కో అధికారుల తీరుపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యుత్ వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# హుజుర్ నగర్ సి ఐ ని కలిసిన మఠంపల్లి కాంగ్రెస్ నాయకులు



**అక్షిత న్యూస్, మఠంపల్లి**

ఐ జి ఆఫీస్ లో పని చేసి హుజూర్ నగర్ సి ఐ గా బదిలీ అయినటువంటి చలమంద రాజు ను మఠంపల్లి మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు, చలమంద రాజు గతంలో మఠంపల్లి ఠాణ లో యస్ ఐ గా ఉద్యోగం చేశారు, చలమంద రాజు కు మట్టంపల్లి కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బచ్చలకూరి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలక గురవయ్య, దేవపంగు ప్రసాదు, టీ యం ఆర్ పి యస్ నాయకులు రావూరి భాస్కర్, వి హెచ్ పి యస్ రాష్ట్ర నాయకులు ఏసు మల్ల రాములు, రఘునాథపాలెం మాజీ యం పి టి సి మేడి సామెలు, మాతంగి జోజి, అమరారపు ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామక పత్రాలను అందుకోనున్న జిల్లా అభ్యర్థులు...!

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం (14-02-2024) నాడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను అందజేయనున్న నేపథ్యంలో హైదరాబాద్ పంపేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. మంగళవారం నాడు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి ఆయన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు సివిల్, ఏఆర్, ట్రాన్స్ పోర్ట్, ఫైర్, ఎక్సైజ్, తెలంగాణ ప్రత్యేక పోలీస్ విభాగాలతో కలిపి



జిల్లా నుంచి (199 )మంది ఎంపికయ్యారన్నారు. వారిని (5) ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాద్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా స్థాయి ఐదుగురు అధికారులను నియమించి అభ్యర్థులు వెళ్లి, వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.అంతక ముందు కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో జరుగుతున్న ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఏవో వినోద్ కుమార్, డీఈవో రాము, డీఎంవో నరేందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి బీ. రవీందర్, ఫైర్, డి ఆర్ డి ఓ అడిషనల్, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ చలో నల్గొండ కార్యక్రమం

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు డివిజన్ల తాజా మాజీ అధ్యక్షులు, భారస పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,పలు విభాగాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు,మహిళలు,కార్యకర్తలు, పార్టీ అభిమానులు గౌరవ మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ కి మరియు పలువురు మాజీ మంత్రులకు ,ఎమ్మెల్యేలకు నియోజకవర్గ పరిధిలో ఘన స్వాగతం పలికారు.




# ఎస్సీ విద్యార్థులకు ఉచిత విద్య కింద బెస్ట్ అవైలబుల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం....

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్.....**

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, కలెక్టరేట్ కార్యాలయంలోని ఎల్బీ ఛాంబర్లో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద జిల్లాలోని 11 ప్రైవేట్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఎస్సీ విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) నందు 2024-25 విద్యాసంవత్సరం లో ప్రవేశం కల్పించటానికి జిల్లాకు చెందిన ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలల నుంచి ప్రభుత్వ నియమనిబంధనలు అనుసరించి, చివరి తేదీ అయిన ఈ నెల 29లోగా దరఖాస్తులు చేసుకో వాలని కోరారు.పూర్తి వివరాలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మొదటి అంతస్తులు ఉన్న షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారిని సంప్రదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్. కొర్నేలియస్, వివిధ ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా - .జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పతీ సమస్యకు పరిష్కారం చూపుతానని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం రోజున అల్విన్ కాలనీలో డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్ బస్తీలో పర్యటించి స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ సమస్యను ప్రజలు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మనెపల్లి సాంబశివరావు, శేషు, శిరీషా సత్తుర్, రవి ,రఫిక్, కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# జనగామలో మార్కండేయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు....

**పిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలోని స్థానిక వీవర్స్ కాలనీ లోశ్రీ భక్త మార్కండేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు మార్కండేయ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు కొమ్మురి ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన పూజలు నిర్వహించి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, వంగాళా మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు, శ్రీరామ్ శ్రీనివాస్,వంగ యుగేందర్, బీరు సత్యనారాయణ, ఎలగందుల వెంకటేష్, బొంతపల్లి చిన్న, కె సమత, వెంకటేష్ బిట్ల చిన్న, పాశికాంత్ వెంకటేష్, కొండా కిరణ్, కిషోర్, కొండా శ్రీనివాస్, కె రాజు, వై వెంకటేష్, బి సత్తి , పాల్గొన్నారు.

# ముమ్మరంగా టీజీవో సభ్యత్వ నమోదు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఖజానా కార్యాలయము ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీస్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ మైన్స్ అండ్ జువాలజీ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ హార్టికల్చర్ సెరికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ డిఆర్డిఎ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులందరికీ టీజీవో సభ్యత్వము జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు.జిల్లా ఉపాధి కల్పనా అధికారి కొండపల్లి శ్రీరామ్ కు సభ్యత్వం అందించారు.

# పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సన్మానించిన జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే.





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఈనెల 19 న రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆచార్య కూరెళ్ల గ్రంథాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టరుకు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మంగళవారం నాడు ఆయన ఛాంబర్లో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో వాహనాలు తనిఖీ చేసిన ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా

**శిక్షణలో భాగంగా ట్రైనీ ఐపీఎస్ కోదాడ లో వాహనాల సోదాలు**

**వారం రోజులపాటు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ**

**గంజాయి , ఇతర మాదక ద్రవ్యాల రవాణాపై నిఘా.. ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా**

**కోదాడ అక్షిత ప్రతినిధి**





గంజాయి ఇతర మాదకద్రవ్యాల రవాణాపై సూర్యాపేట జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ట్రైనింగ్ ఐపీఎస్ రాజేష్ మీనా అన్నారు మంగళవారం కోదాడ పట్టణంలో శిక్షణలో భాగంగా వాహనాల సోదాలు నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న కోదాడ కు ఇతర రాష్ట్రాల నుండి అనుమతి లేని వ్యాపారాలు జరుగుతుంటాయని పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలన్నారు. జాతీయ రహదారిపై పోలీస్ నిఘాను పెంచుతున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాము ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ఏఎస్ఐ కన్నె కంటి పోతులూరిరాచారి సిబ్బంది నరసింహ బాలు నాగరాజు కొండలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిపై వీధి కుక్క దాడి..ముఖం పై గాయాలు

**స్థానికులు కుక్కను తరమడంతో తప్పిన ప్రాణగండం**

**కోదాడలోని 17వ వార్డు తిలక్ నగర్ లో వీధి కుక్కల బెడద**

**వీధి కుక్కలు స్వైర వివాహారం చేస్తున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**కుక్కలను వధించాలని స్థానికుల డిమాండ్**

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు తిలక్ నగర్ లో వీధి కుక్క దాడి చేసిన సంఘటనలో ఓ చిన్నారికి గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా నివాసం ఉంటున్న రసూల్, ఆయేషా దంపతుల మూడేళ్ల చిన్నారి రబియా ఆడుకోవడానికి వీధిలోకి వచ్చింది. వీధిలో తిరుగుతున్న కుక్క చిన్నారిపై దాడి చేసి గాయపరుస్తుండగా స్థానికులు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు మంగతాయారు సర్వేశ్వరరావు గమనించారు. స్పందించిన వారు కర్రలతో వీధి కుక్కను తరమడంతో చిన్నారికి ప్రాణగండం తప్పింది.కుక్క చిన్నారిని కింద పడి వేసి ముఖంపై గిరింది. కాగా వార్డులో వీధి కుక్కలు స్వైర వ్యవహారం చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కల వల్ల చిన్నారులు పాఠశాలకు వెళ్లే పరిస్థితి లేదని తల్లిదండ్రులు భయాందోళనలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలను బంధించాలని స్థానికులు కోరుతున్నారు